CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KAMMAM, NIZAMABAD, MAHABOOBNAGAR, KURNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAHMUNDRY, VIZAG.



## ఆధ్యాత్మిక నగరిగా..

# అయోధ్య

దీపావళి వెలుగుల్లా ప్రతిష్ఠాపన

భారీగా భద్రతా ఏర్పాట్లు చేపట్టిన పోలీసులు

ఏటా ప్రతిష్ఠాపన చేపడతామన్న సిఎం యోగి

అయోధ్య, : అంతారామమయం.. ఈ జగమంతా రామమయం అన్నట్లుగా అయోధ్య సర్వాంగ సుందరంగా..ఆధ్యాత్మిక నగరంగా రూపుదిద్దుకుంటోంది. ఎక్కడ చూసినా రామాయణం తాండవిస్తోంది. 22న ఆలయ ప్రతిష్ఠాపనకు చురుకుగా ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయి. అయోధ్యలో అడుగుపెట్టగానే ఆధ్యాత్మిక వాసనలు కనిపిస్తున్నాయి. అయోధ్యలో ఈనెల 22న నూతన రామాలయంలో బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ముస్ముందు అయోధ్యలో అనేక అభివృద్ధి పనులు జరగనున్నాయి. తాజాగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ విలేకరుల సమక్షంలో అయోధ్యలో అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

2వ పేజీలో...



## ఢిల్లీ గుప్పిట నుంచి తెలంగాణను

# దక్కించుకోవాలి

- కాంగ్రెస్ హామీలను నెరవేర్చడం కష్టమే
- కష్టపడితేనే ఎంపి సీట్లను సాధించుకోగలం
- పార్టీ నిలవాలంటే మనమంతా గట్టిగా పనిచేయాలి
- వరంగల్ సమీక్షలో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

2వ పేజీలో...



2వ పేజీలో...

## 2024 కల్లా అభివృద్ధి చెందిన దేశంగా

# భారత్

### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

గాంధీనగర్ : భారతదేశాన్ని 2024 కల్లా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ సెంటర్‌లో పదవ "వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్" ను ప్రధాన మంత్రి బుధవారం నాడు ప్రారంభించారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జయద్ అల్ నహ్యాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ పదేళ్ల క్రితం ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో 11వ స్థానంలో ఉన్న ఇండియా ఈరోజు 5వ స్థానంలోకి..



తెలంగాణకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానం తొలిసారి అధికారికంగా రేవంత్ పర్యటన

## పెట్టుబడులే లక్ష్యంగా

# దావోస్ పర్యటన

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : తెలంగాణలో అధికారం చేపట్టాక పాలనలో దూకుడు మొదలు పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి పారిశ్రామిక విధానంలోనూ కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహం ఉంటుందని ప్రకటించారు. అలాగే పెట్టుబడులపై దృష్టి సారించారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. పారిశ్రామిక, ఐటీ విధానాలపై కసరత్తు చేస్తున్నారు. పెట్టుబడులను ఆకర్షించే క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి... దావోస్ పర్యటనకు వెళ్తున్నారు. దావోస్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరుకానున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ కూడా సిఎంవో విడుదల చేసింది. ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఆయన పర్యటిస్తారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సుకు ఆయన హాజరుకానున్నారు. దావోస్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు ప్రముఖ గ్లోబల్ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో రేవంత్ సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే అవకాశాలు, ప్రయోజనాల గురించి వారికి వివరించ నున్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. దావోస్‌లో ప్రతి ఏడాది ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుంది. వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు, మల్టీ నేషనల్ కంపెనీల అధినేతలు, పెట్టుబడిదారులు హాజరవుతుంటారు. భారత్ నుంచి ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్ర, కుమార మంగళం బిర్లా, గౌతమ్ అదాని.. వంటి పారిశ్రామికవేత్తలు ఈ సదస్సుకు క్రమం తప్పకుండా హాజరవుతుంటారు.



2వ పేజీలో...

## రాహుల్ గాంధీకి మణిపూర్ ప్రభుత్వం

# షాక్

### న్యాయ యాత్రకు అనుమతి ఇవ్వలేమిన వెల్లడి

## టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల రాజీనామాలు



### ఆమోదించిన గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : టీఎస్‌పీఎస్సీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల రాజీనామాలకు గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడ్డాక కొన్ని రోజులకు ఛైర్మన్ పదవికి జనార్ధాన్ రెడ్డి రాజీనామా చేశారు. అనంతరం ఒక్కొక్కరిగా సభ్యుల రాజీనామా చేస్తూ వచ్చారు. తమ రాజీనామా లేఖలను గవర్నర్‌కు పంపించారు. అప్పటి నుంచి ఈ రాజీనామాలు గవర్నర్ వద్దే పెండింగ్ లో ఉన్నాయి. తాజాగా వాటిని గవర్నర్ ఆమోదించారు.

2వ పేజీలో...

## నాంపల్లిలో పట్టాలు తప్పిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్

### పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు

### పలు ఎంఎంటిఎస్ రైళ్ల రద్దు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : హైదరాబాద్ నాంపల్లి రైల్వేస్టేషన్‌లో చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చిన రైలు నాంపల్లి స్టేషన్‌లో ఆగే క్రమంలో డెడ్ ఎండ్ గోడను ఢీకొట్టింది. దాంతో రైలులోని మూడు బోగీలు పట్టాలు తప్పి పక్కకు వెళ్లాయి. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.నాంపల్లి రైల్వేస్టేషన్‌లో జరిగిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంతో పలు ఎంఎంటీఎస్ రైళ్లు రద్దయ్యాయి. హైదరాబాద్ (నాంపల్లి) నుంచి మేడ్చల్ (47244), మేడ్చల్ నుంచి హైదరాబాద్ (47251) ఎంఎంటీఎస్ రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంపై.. దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌ఓ రాకేష్ మాట్లాడుతూ.. ట్రైన్ డెడ్ ఎండ్‌ను ఢీకొట్టడం వల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుందన్నారు. ఎస్ టూ, ఎస్ త్రీ, ఎస్ సిక్స్ బోగీలు ఈ ప్రమాదంలో పట్టాలు తప్పాయన్నారు. రైలు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామని.. ఇప్పుడే ప్రమాదానికి కారణాలు చెప్పలేమని అన్నారు. రైలు ప్రమాదంలో ఆరుగురు గాయపడ్డారని వారికి రైల్వే హాస్పిటల్‌లో చికిత్స కొనసాగుతోందని అన్నారు. ప్రయాణికులంతా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లోనే దిగిపోయారని రాకేష్ తెలిపారు. రైలు ప్రమాదంతో నాంపల్లికి వచ్చే పలు ఎంఎంటీఎస్ రైళ్ళను రద్దు చేశామన్నారు. రైలు ప్రమాదంపై కమిటీ దర్యాప్తు చేస్తోందన్నారు. పునరుద్ధరణ పనులు పూర్తి అవుతాయని రాకేష్ వెల్లడించారు.



## ఎంపి సీట్ల కోసం బిజెపి

# పక్కా వ్యూహం

### అయోధ్యను బాగా హైలెట్ చేసేలా ప్రచారం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ అగ్రనేతలు మెజార్టీ సీట్లు సాధించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు.పార్లమెంట్ ఎన్నికలో బీజేపీ అంతుచిక్కని వ్యూహంతో ముందుకు వెళ్లనున్నట్లు స్పష్టమవుతోంది. తెలంగాణలో మెజారిటీ ఎంపీ సీట్లు గెలుచుకునే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. పదిహేడు స్థానాలకు ఇంచార్జిలను ప్రకటించి ఎన్నికల శంఖారావం మోగించిన కమల సేన వ్యూహం పై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. పార్లమెంట్‌లో పది స్థానాలు పక్కాగా గెలవాలి అని టార్గెట్ పెట్టుకున్న బీజేపీ దానికి అనుగుణంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఇంచార్జిల అంశాన్ని బీజేపీ పెద్దలు చాల కీలకంగా తీసుకున్నారు.

2వ పేజీలో...

అయోధ్యలో సెవెన్ స్టార్ హోటల్ నిర్మిస్తామని, దానిలో శాకాహారం అందిస్తామని యూపీ సీఎం యోగి తెలిపారు. అలాగే ప్రతీయేటా అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ ఉత్సవం నిర్వహిస్తామని అన్నారు. ఎప్పుడో పదేళ్ల క్రితమే జరగాల్సిన ఉత్సవం ఇప్పుడు జరుగుతోందని అన్నారు. ఈ నెల 22న అయోధ్యలో జరిగే ఉత్సవం వెలుగుల పండుగ దీపావళి లా ఉంటుందని అన్నారు. అయోధ్యలో హోటళ్ల ఏర్పాటుకు సంబంధించి 25కు పైగా ప్రతిపాదనలు వచ్చాయన్నారు. వాటిలో ఒకటి కేవలం శాకాహారం అందించే సెవెన్ స్టార్ హోటల్ అని తెలిపారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక అధికారులతో చర్చించామని అన్నారు. అయోధ్యకు దేశంలోని నలుమూలల నుంచి రోడ్డు, విమాన, రైలు కనెక్టివిటీ ఏర్పడిందన్నారు. వీధి వ్యాపారుల వ్యాపార నిర్వహణ కు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. అయోధ్యలో గ్రీన్ కారిడార్ నిర్మిస్తామని, రామభక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గత రామనవమికి ఐదు లక్షల మంది భక్తులు అయోధ్య కు వస్తారని అంచనా వేయగా, ఆ సంఖ్య 35 లక్షలు దాటిందని ముఖ్యమంత్రి తెలిపారు. అయోధ్యకు వచ్చే రామభక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ క్రమంలో ఈ నెల 22న జరగనున్న అయోధ్య ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన అయోధ్య విమానాశ్రయానికి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) భద్రత అందించనుంది. ప్రయాణికులు రాకపోకలు సాగించే ఎయిర్ గేట్‌వే సదుపాయానికి ముప్పు ఉన్న నేపథ్యంలో ఎయిర్ పోర్టుకు భద్రత కల్పిస్తున్నట్లు సీఐఎస్ఎఫ్ వెల్లడించింది. ప్రారంభోత్సవం సందర్భంగా దేశ విదేశాల నుంచి పలువురు రానున్నందున అయోధ్యలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎయిర్ పోర్టు కు సెక్యూరిటీ కల్పించినట్లు అధికారులు వెల్లడించారు. అవసరమైతే ఈ సంఖ్యను మరింత పెంచుతామన్నారు. మొదటి దశలో, విమానాశ్రయం 65,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంటుంది. గంటకు రెండు నుంచి మూడు విమానాలు రాకపోకలు సాగించేలా నిర్మించారు. బోయింగ్ 737, ఎయిర్‌బస్ 319, 320 ఈ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యేలా ఏర్పాట్లు చేశారు. రెండో దశలో రన్‌వే పొడవు 2,200 మీటర్ల నుంచి 3,700 మీటర్లకు పెరుగుతుంది. తద్వారా బోయింగ్ 787, బోయింగ్ 777 వంటి అంతర్జాతీయ విమానాలు అయోధ్యలో ల్యాండ్ అవుతాయి. 50,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఎయిర్ పోర్టు విస్తరించి ఉంటుంది.

ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందుకు మనమంతా కలసికట్టుగా కృషి చేయాల్సి ఉందన్నారు. కొన్ని తప్పిదాల వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో మనం ఓటమి పాలయ్యాం. ఇప్పుడు ఢిల్లీ చేతుల్లోకి తెలంగాణ వెళ్ళింది. మన తెలంగాణ మన చేతుల్లోకి తెచ్చుకునే సమయం ఆసన్నమైంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోండి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. తెలంగాణ గళం, బలం ఢిల్లీలో వినిపించాలంటే మనం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఉందని కెటిఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశం 8వ రోజు తిరిగి ప్రారంభమైంది. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీటీసీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, కడియం శ్రీహరి,పోచారం శ్రీనివాస రెడ్డి, మధు సుధనాచారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, పొన్నాల లక్ష్మయ్య, రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.సమావేశానికి లేటుగా మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ వచ్చారు. ఈ క్రమంలోనే వినయ్ భాస్కర్‌కు కేటీఆర్ చురకలు అంటించారు. అసెంబ్లీకీ లేటే, మీటింగ్‌కు లేటేనా అని ప్రశ్నించారు. ఇక ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ..రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాలు నిర్వహిస్తున్నాము. తల్లడిల్లి ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్ల పాటు చల్లగా కాపాడుకున్నాం. ఇప్పుడు మళ్లీ మనం పట్టు సాధిస్తేనే మనగలుగుతామని అన్నారు. స్వల్పకాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే లక్షణం కాంగ్రెస్ హామీలను అమలు చేస్తామని ప్రకటించిన ఆ పార్టీ.. ఇప్పుడు ఉద్దేశపూర్వకంగా కాలాయపన చేస్తున్నది. కాంగ్రెస్ నెల రోజుల పాలనా పోకడలే అందుకు సాక్ష్యం. ప్రభుత్వ తీరుతో ప్రజల్లో అప్పుడే అసహనం ప్రారంభమైంది. హామీల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ మీద ఒత్తిడి తెస్తూ రాష్ట్ర ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది. ఆ దిశగా బీఆర్ఎస్ శ్రేణులు కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉంటేనే మరింత పోరాట పటిమ చూపగలమని కేటీఆర్ అన్నారు. ఉద్యమంలో గట్టిగా పోరాడిన చరిత్రను గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధికారంలో ఉండటం కన్నా ప్రతిపక్షంలో ఉండటమే కాంగ్రెస్ పార్టీకి ప్రమాదకరమని చెప్పారు. రెండుమూడు నెలలకోసారి అన్ని స్థాయిల కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు రాజకీయ అస్థిత్వంగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను గెలిపించిందని కేటీఆర్ పేర్కొన్నారు. పదేండ్ల అనతికాలం లోనే తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. 'తెలంగాణ గళం బీఆర్ఎస్. తెలంగాణ బలమూ బీఆర్ఎస్సే. బీఆర్ఎస్ వేయబోయే ప్రతి అడుగులో కేసీఆర్ దళంగా ఐకమత్యంగా ముందుకు సాగుదాం. తెలంగాణ సాధించిన ఘనతకు, వెలుగొందుతున్న ప్రభకు ఏమాత్రం భంగం కలిగించకుండా చూసుకోవాల్సిన బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులపై ఉన్నది. ఉద్యమ స్ఫూర్తిని, నిన్నటిదాకా సాధించిన ప్రగతిని తిరిగి నిలబెట్టుకుందాం. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందాం' అని పిలపునిచ్చారు.

# ఎంపి సీట్ల కోసం బిజెపి పక్కా వ్యూహం

**మొదటిపేజీ తరువాయి...**

కాంగ్రెస అధికారంలో ఉండడంతో పాటు, విపక్ష బిఆర్ఎస్ కూడా పోటీని తట్టుకుని ఎంపి సీట్లను గెల్చుకునే వ్యూహాలను అమలు చేయాలని చూస్తోంది. ప్రధానంగా అయోధ్యతో పాటు పలు జాతీయ అంశాలపై ఫోకస్ పెడుతోంది. అలాగే కాంగ్రెస్‌పైనా అప్పుడే విమర్శలను ఎక్కుపెడుతోంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని ముఖ్య నాయకులకు బాధ్యతలు అప్పగించింది. అయితే 17 ఎంపీలకు ఇంచార్జిలను నియమించిన విధానం చూస్తే ఇంచార్జీలే అభ్యర్థులు అవ్వనున్నారా అనే అనుమనాం కూడా వస్తోంది. అన్ని సీట్లలో కాకపోయినా కొన్ని స్థానాల్లోనైనా ఇంచార్జిలకు సీట్లు ఇస్తారా అనే చర్చ పార్టీలో జోరందుకుంది. ఇక ఎంపీ స్థానానికి కూడా పార్టీలో డిమాండ్ నెలకొంది. ఒక్కో సీట్ కోసం ఏకంగా ముగ్గురు నుంచి నలుగురు ఆశావాహులు ఢిల్లీ స్థాయి నుంచి పైరవీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సిట్టింగ్ ఎంపీలతో పాటు సీనియర్ నాయకులు కూడా సీట్ల కోసం పోటీ పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 8 మంది ఎమ్మెల్యేలతో పాటు మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు ఎంపీ లక్ష్మణ్ కూడా ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వారికి బాధ్యతలు ఇవ్వడం వల్ల ఉపయోగం ఉంటుందని భావిస్తున్నారు. ఎమ్మెల్యేలుగా తాము అవలంబించిన గెలుపు వ్యూహాన్ని ఎంపీ ఎన్నికల్లో ఉపయోగిస్తారన్న ఆలోచలో అధిష్టానం ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ప్రచారంతో పాటు పోల్ మేనేజ్ మెంట్ పక్కాగా ఉంటుందని బీజేపీ ముఖ్య నాయకులు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే వారికి ఇంచార్జి బాధ్యతతలు ఇచ్చినట్లు తెలుస్తోంది. గెలిచిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో పాటు మాజీలు అందరికీ తమ సొంత పార్లమెంట్ నియోజవర్గ బాధ్యతలు అప్పటించారు. దీనివల్ల అసెంబ్లీ నియోజక వర్గాలను ప్రభావితం చెయ్యడంతో పాటు పక్క నియోజవర్గాలను కూడా కోఆర్డినేట్ చేసుకోవచ్చనేది పార్టీ అగ్ర నేతల వ్యూహంగా తెలుస్తోంది. నాలుగు సీట్లను గతంలో గెల్చుకోగా మోడీ ఛరిష్మాతో మరో 8 సీట్లను ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది. అయోధ్య అంశాన్ని బాగా ప్రచారం చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఇదే తమను గట్టెక్కించగలదని నేతలు భావిస్తున్నారు.

# పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ పర్యటన

**మొదటిపేజీ తరువాయి...**

కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ సదస్సులో పాల్గొంటుంటారు. తమ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకుని రావడానికి ప్రయత్నాలు సాగిస్తుంటారు. ఈ ఏడాది తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో దావోస్‌లో జరగనున్న సదస్సుకు రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. దావోస్ పర్యటనకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెళ్లనున్నారు. వాళ్లతోపాటు ముఖ్యమంత్రి కార్యదర్శి వి.శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, పెట్టుబడుల వ్యవహారాల విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, మీడియా ప్రతినిధి కర్రి శ్రీరామ్, ముఖ్య భద్రతాధికారి తస్ఫీర్ ఇక్బాల్, ఉదయ సింహా, గుమ్మి చక్రవర్తి వెళ్తున్నారు. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే చర్చల్లో తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడంపై అంతర్జాతీయ వ్యాపార సంస్థల ప్రతినిధులతో మాట్లాడనున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. గత ఏడాది జనవరి మూడో వారంలో చివరి డబ్ల్యూఈఎఫ్ పర్యటన జరగగా... అప్పటి ఐటీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలోని బృందం హాజరైంది. ఆ సమయంలో..కేటీఆర్ సుమారు రూ.21వేల కోట్ల పెట్టుబడులను పొందినట్లు సమాచారం. ఈ ఏడాది తెలంగాణలో విదేశీ కంపెనీలు పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేసేందుకు రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం చర్చలు జరపనుంది. విదేశీ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, సౌకర్యాలను ఈ బృందం వివిధ కంపెనీల ప్రతినిధులకు వివరించనుంది. ఐటీ, ఫార్మా, బయో, ఏరోస్పేస్, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్ రంగాల్లో అవలంబిస్తున్న విధానాలు, విదేశీ పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యత వంటి అంశాల గురించి వివరించనున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

# రాహుల్ గాంధీకి మణిపూర్ ప్రభుత్వం షాక్

**మొదటిపేజీ తరువాయి...**

న్యూఢిల్లీ, : మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో జనవరి14 నుంచి ప్రారంభమయ్యే భారత్ జోడో న్యాయ్ యాత్రపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఉన్నాయని, యాత్రకు అనుమతి ఇవ్వలేమని మణిపూర్ ప్రభుత్వం స్పష్టం చేసింది. మణిపూర్ సర్కార్ నిర్ణయంపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. అయితే షెడ్యూల్ ప్రకారమే రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇంఫాల్ లోని మరో ప్రాంతం నుంచి యాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు. భారత్ జోడో యాత్ర విజయవంతం కావడంతో మణిపూర్‌లో ప్రారంభమై ముంబైలో ముగియనున్న 'భారత్ జోడో న్యాయ యాత్ర' చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అయితే ఈ యాత్ర ప్రారంభం కాకముందే కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వాస్తవానికి, యాత్ర ఎక్కడ నుండి ప్రారంభించాలో మణిపూర్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడానికి నిరాకరించింది. ఈ యాత్ర జనవరి 14 నుంచి ప్రారంభం కానుంది. కానీ ఇప్పటికీ అనుమతి లేకపోవడంతో ప్రయాణం ప్రమాదంలో పడింది. మణిపూర్ ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందించారు. ఇది రాజకీయ ప్రయత్నం కాదని, యాత్రను రాజకీయం చేయవద్దని ఆయన అన్నారు. మణిపూర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కె మేఘచంద్ర, పార్టీ నేతల బృందంతో కలిసి బుధవారం ఉదయం ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్‌ను కలిశారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని సాకుగా చూపుతూ భేటీ సందర్భంగా సీఎం అనుమతి నిరాకరించారని అన్నారు. ఇదిలావుంటే మణిపూర్ నుంచి ముంబై వరకు 6,500 కిలోమీటర్ల మేర సాగే ఈ చారిత్రాత్మక యాత్ర యువత, మహిళలు, రైతులు, పేదలకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో మణిపూర్‌లోని ఇంఫాల్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర దేశంలోని 15 రాష్ట్రాల గుండా ముంబయిలో ముగుస్తుంది. ఇప్పుడు ఈ యాత్ర మార్గంలో అరుణాచల్ ప్రదేశ్ కూడా చేర్చారు.

# 2024 కల్లా అభివృద్ధి చెందిన దేశంగా భారత్

**మొదటిపేజీ తరువాయి...**

వచ్చిందని ప్రధాని ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంలోని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగనుందని ప్రధాన ఏజెన్సీలన్నీ అంచనా వేస్తున్నాయని, యావత్ ప్రపంచం ఇదే అంచనాలతో ఉందని, అయితే ఇది జరిగితీరుతుందని తాను గ్యారెంటీ ఇవ్వదలచుకున్నానని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతర్జాతీయ పరిస్థితిలు అందరికీ తెలిసిన విషయమేనని, ఇలాంటి పరిస్థితుల్లో భారత ఆర్థిక వ్యవస్థ అన్ని ప్రతికూలతలను ఎదుర్కొని అభివృద్ధిలో పురోగమన బాట పట్టడం వెనుక గత పదేళ్లలో సంస్థాగత సంస్కరణలో మనం దృష్టి సారించడమే ప్రధాన కారణమని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలతో భారత ఆర్థిక వ్యవస్థ సత్తా, సామర్థ్యం, పోటీతత్వం పెరిగిందని అన్నారు.

యూఏఈకి చెందిన కంపెనీలు ఇండియాలోని ఫోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో బిలియన్ల డాలర్లు కొత్త పెట్టుబడులతో ఒప్పందాలు కుదుర్చుకుందని మోదీ చెప్పారు. సుస్థిరతకు కీలక స్తంభంగా భారత్ వైపు ప్రపంచదేశాలు చూస్తున్నాయని అన్నారు. వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్‌లో యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జయెద్ పాల్గొనడం తమకెంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఇండియా, యూఏఈ మధ్య సంబంధాలు మరింత పరిపుష్టం కావడానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరుకావడం ఒక సంకేతమని అన్నారు.

**రాబోయే 25 ఏళ్లు ఇండియాకు అమృత్ కాలం ..:** భారతదేశం ఇటీవల 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పూర్తి చేసుకుందని, ఇప్పుడు రాబోయే 25 ఏళ్లపై దృష్టి సారించిందని చెప్పారు. 100 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల సమాయానికి అభివృద్ధి చెందిన భారత్‌గా దేశాన్ని తీర్చిదిద్దడం మన ముందు ఉన్న లక్ష్యమని అన్నారు.

ఆ కారణంగా రాబోయే 25 ఏళ్ల అమృత్ కాల్‌గా ముందుకు వెళ్తామని చెప్పారు. అమృత్ కాల్ దిశగా జరుగుతున్న తొలి వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ ఇది కావడం ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశమని అన్నారు. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో కీలక భాగస్వాములుగా 100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతున్నారని మోదీ తెలిపారు.

# అయోధ్యకు లక్ష తిరుపతి లడ్డూలు...



**రూ.30 లక్షల నెయ్యి విరాళం ఇచ్చిన టీటీడీ సభ్యుడు**

**తిరుమల, యదార్థవాది ప్రతినిధి :** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వరుడు కొలువైనదివ్యక్షేత్రం తిరుమల. శ్రీ శ్రీనివాసుడు ఎంతటి నైవేద్య ప్రియుడో? అంతటి భక్త ప్రియుడు కూడా. అందుకే అద్యంతం తిరుమల భక్త జన సందోహంగా ఉంటుంది. నిత్యం గోవింద నామాలతో తిరుగిరులు మారుమ్రోగుతూనే ఉంటాయి. త్రేతాయుగంలో రాముడైనా ఆ పరంధామ, కలియుగంలో ఆ శ్రీ వెంకటేశ్వరుడు అని ఎన్నో పురాణ ఇతిహాసాలు ఘోషిస్తున్నాయి. ఎన్నో అవరోధాలు అనంతరం రామజన్మ భూమి అయోధ్యలో పితృ వాక్య పరిపాలన గావించిన శ్రీ రామ చంద్రమూర్తి ఆలయం అత్యంత వైభంగా తీర్చిదిద్దారు కళాకారులు. జనవరి 22వ తేది శ్రీరామ చంద్రుడు ఆలయంలో అర్చవతార మూర్తిగా ప్రతిష్ఠించేందుకు సర్వం సిద్ధం అయ్యింది. స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపనకు శ్రీవారి లడ్డు ప్రసాదం ప్రత్యేక ఆకర్షణగా, ప్రత్యేక ప్రసాదంగా పంచేందుకు ఆలయ కమిటీ సంసిద్ధం అయ్యింది. టీటీడీ సైతం లడ్డూల పంపిణీ ప్రక్రియకు సర్వం సిద్ధం చేస్తుంది. ముందుగా 175 గ్రాముల సాధారణ లడ్డూలను పంపాలని టీటీడీ యోచించింది. రవాణాసైతం కష్టంగా మారిలడ్డూ బూందిగామారే అవకాశం అధికంగా కనిపించింది.దీంతో శ్రీ రామజన్మ భూమి ట్రస్ట్ కమిటీ శ్రీవారి ఆలయంలో వితరణ చేసే ఉచిత లడ్డూలను పంపాలని కోరింది. దీంతో ప్రత్యేకంగా 25 గ్రాముల చిన్న లడ్డూలను టీటీడీ తయారు చేయిస్తుంది. దాదాపు లక్షకు పైగా లడ్డూలను టీటీడీ అయోధ్యకు పంపనుంది. శ్రీ రామచంద్ర మూర్తి ఆలయానికి తరలించే లడ్డూ ప్రసాదం తయారీకి ముఖ్యంగా స్వచ్ఛమైన దేశి నెయ్యి అవసరం ఉంటుంది. ఆ నెయ్యి కొనుగోలుకు రూ.30 లక్షలు విరాళంగా సమర్పించారు పాలకమండలి సభ్యుడు సౌరభ్.

# పచ్చి మోసగాడు చంద్రబాబు

**విజయవాడయదార్థవాది ప్రతినిధి :** తిరువూరులో నన్ను రౌడీ ముఖలతో కొట్టించాలని లోకేష్ అనుకున్నారు. నేను తొమ్మిదేళ్ళలో తప్పు చేశానా చూపించండని ఎంపి కేశినేని నాని అన్నారు. చంద్రబాబు మోసగాడు ప్రపంచానికి తెలుసు. పచ్చి మోసగాడు చంద్రబాబు నా కుటుంబంలో చిచ్చు పెట్టారు. ఎంపీ పదవికి ఈ రోజు మెయిల్ ద్వారా రాజీనామా పంపిస్తా. పార్టీకి రాజీనామా చేస్తా. సీఎం జగన్ తో కలిసి పని చేస్తా. చంద్రబాబు పచ్చి మోసగాడు ఈ రాష్ట్రానికి పనికి రాడు. జగన్ పెద్దల పక్ష పాతి,జగన్ నాకు బాగా నచ్చారు. నా రాజీనామా ఆమోదం పొందగానే వైసీపీలో చేరుతానని వెల్లడించారు. నాకు నా విజయవాడ అభివృద్ధి ముఖ్యం, విజయవాడ పట్ల చంద్రబాబు కి చిత్త శుద్ధి లేదు. విజయవాడ రియాల్టీ అమరావతి డ్రీమ్ సిటీ జగన్ మోహన్ రెడ్డిని టికెట్ అడగడం లేదు, ఆయన ఏ బాధ్యత అప్పగిస్తే ఆ పని చేస్తా. లోకేష్ పాదయాత్ర చేయడానికి ఏమి హక్కు వుంది,నువ్వు అఫ్ట్రాల్ ఓడిపోయిన ఎమ్మెల్యే . నేను నీ ముందు వచ్చి జి హుజూర్ అనాలా...నీకు ఏమి రైట్ వుంది అని సీనియర్ నేతలను శాసిస్తున్నావ్. నువ్వు ఏమి త్యాగాలు చేశావ్, నేను టీడిపి కోసం 2 వేల కోట్ల రూపాయలు నష్టపోయా. జనసేన,టిడిపి 40 సీట్లు మించిరావని అన్నారని అన్నారు.

# టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల రాజీనామాలు

**మొదటిపేజీ తరువాయి...**

దీంతో టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల నియమాకానికి లైన్ క్లియర్ అయింది. కొత్త సభ్యుల నియమాకం తరువాత జాబ్ నోటిఫికేషన్లపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. చైర్మన్, ఐదుగురు సభ్యుల రాజీనామాలను గవర్నర్ తమిళిసై బుధవారం ఆమోదించారు. గత సంవత్సరం డిసెంబర్‌లో టీఎస్‌పీఎస్ చైర్మన్ బి.జనార్ధన్‌రెడ్డి రాజీనామా చేశారు. కాగా, టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల రాజీనామాలను వెంటనే ఆమోదించాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. ఆ మేరకు గవర్నర్ తమిళిసైకి ఆయన లేఖ రాశారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల రాజీనామాలు చేసి నెల రోజులు గడుస్తున్నా.. గవర్నర్ వాటిని ఇంత వరకు ఆమోదించడం లేదని అన్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ లేకపోవడంతో ఉద్యోగాల భర్తీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నామని లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గవర్నర్ బుధవారం టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల రాజీనామాలకు ఆమోదం తెలిపింది.

పార్టీలన్నీ ఒక్కతాటిపైకి వచ్చాయి సరే...మరి తరవాతి సంగతేంటి..? ఇప్పటికి నాలుగైదు సార్లు సమావేశమయ్యారు. కానీ ఇప్పటి వరకూ కూటమి నుంచి అధికారికంగా "ఇదీ మా ప్రణాళిక" అన్న ప్రకటన రాలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తప్ప మిగతా ఎవరూ పెద్దగా అసక్తి చూపించినట్టే కనిపించడం లేదు. కూటమిలో అంతా బాగానే ఉండుంటే ఈ పాటికి సీట్‌ల షేరింగ్ విషయంలో ఓ స్పష్టత వచ్చుండేది. ఇక్కడే పార్టీల మధ్య విభేదాలు మొదలయ్యాయి. సైద్ధాంతిక విభేదాలున్న తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలు కలవడం అంటే అదో వింతే. అప్పట్లో బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికలు జరిగినప్పుడు ఈ రెండు పార్టీల మధ్య ఎన్ని విభేదాలు తలెత్తాయో తెలియంది కాదు. కానీ కూటమి ఈ రెండు పార్టీలనూ ఒక్క చోటకు చేర్చింది. అది అ దశకే పరిమితమైంది. సీట్‌ల పంపకాల విషయంలో చిక్కులు వీడడం లేదు. కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి ఇటీవల బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కాస్త గట్టిగానే విమర్శలు చేశారు. "అమె మోదీకి సేవలు చేయడంలోనే సరిపోతున్నట్టుంది" అంటూ మండి పడ్డారు. అసలే ఉప్పు నిప్పు లాంటి పార్టీలు...చివరకి వరకూ ఎలా కలిసి ఉంటాయన్న అనుమానాలకు ఈ విభేదాలు మరింత బలం చేకూర్చుతున్నాయి. ఇక్కడే మరో విషయమూ చెప్పుకోవాలి. "మాపై మీరు జాలి చూపించాల్సిన అవసరం లేదు" అని మమతా బెనర్జీపై కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి నేరుగానే విమర్శలు చేశారు. అంతే కాదు. సొంతగా పోటీ చేసి కూడా గెలిచి చూపిస్తాం అని తేల్చి చెప్పారు. అంటే...బెంగాల్‌లో సీట్‌ల పంపకాల్లో తేడాలు వస్తున్నట్టేగా. ఇక్కడొక్కచోటే కాదు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్‌లోనూ సీట్‌ల పంపకాల సమస్యని తేల్చడం అంత సులభమేమీ కాదు. మహారాష్ట్ర, బీహార్, యూపీ, వెస్ట్ బెంగాల్, పంజాబ్‌లో సీట్ షేరింగ్ విషయంలో చాలా అచితూచి వ్యవహరించాలని చూస్తోంది కాంగ్రెస్. అదే సమయంలో స్థానిక పార్టీలకు ఎక్కువ సీట్‌లు ఇచ్చేందుకు మాత్రం ఆసక్తి చూపించడం లేదు. ఈ డబుల్ గేమ్ వల్లే ఈ సమస్య కొలిక్కి రావడం లేదు. యూపీలో మొత్తం 80 లోక్‌సభ స్థానాలున్నాయి. అందులో కనీస 15-20 సీట్లలో పోటీ చేయాలని చూస్తోంది కాంగ్రెస్. మహారాష్ట్రలో 48 ఉండగా అందులో 16-20 స్థానాల్లో, పశ్చిమ బెంగాల్‌లో 6-10 స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తోంది. ఇది విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మాత్రమే. ఈ లెక్క పెరగొచ్చు కూడా. కానీ...తగ్గే అవకాశాలైతే కనిపించడం లేదు. ఆ మాత్రం స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టకపోతే అసలు తాము పోటీ చేసి ఏం లాభం అనే వైఖరితో ఉంది కాంగ్రెస్. కానీ 2019 నాటి ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక పార్టీలు కాంగ్రెస్‌కి అన్ని సీట్లు ఇచ్చేందుకు ముందుకు వస్తాయా లేదా అన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న. యూపీలో మాత్రం సమాజ్‌వాదీ పార్టీతో పెద్దగా విభేదాలైతే లేవు. ఒకవేళ అఖిలేష్ యాదవ్ ఒప్పుకుంటే యూపీలో కాంగ్రెస్‌కి పెద్దగా సవాళ్లు ఏమీ ఎదురుకాకపోవచ్చు. సీట్‌ల పంపకాలూ తొందరగానే పూర్తవుతాయి. కాంగ్రెస్‌కి ఉన్న సమస్యల్లా బీహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లోనే. బీహార్‌లో ఆర్జేడీ జేడీయూ లాంటి స్థానిక పార్టీలదే హవా. తమకు బలం ఉన్న నియోజకవర్గాలను వదులుకుని కాంగ్రెస్‌కి ఛాన్స్ ఇస్తాయా అన్నది అంతు తేలని ప్రశ్న. అయినా కాంగ్రెస్ కోసం మేమెందుకు త్యాగం చేయాలన్న ఆలోచన వాళ్లలో వచ్చిందంటే హస్తం పార్టీకి చివరకు నాలుగైదు సీట్ల కన్నా ఎక్కువగా మిగలవు. అక్కడే పోటీ చేయాల్సి ఉంటుంది. ఇందుకు కాంగ్రెస్ ఒప్పుకోకపోవచ్చు. అటు మహారాష్ట్రలోనూ ఉద్దవ్ థాక్రే శివసేన పార్టీకి, కాంగ్రెస్‌కి అసలు పొసగడం లేదు. కచ్చితంగా 20 సీట్లలో అయినా పోటీ చేస్తామని శివసేన మొండి పట్టుపడుతోంది. కాంగ్రెస్ కూడా దాదాపుగా అదే కోరుకుంటోంది. కానీ ఎవరి లెక్కలు వాళ్లకుంటాయిగా. పైగా అన్ని స్థానిక పార్టీలూ ఈ లోక్‌సభ ఎన్నికలని చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. తనకు మాలిన ధర్మం ఎందుకన్న ధోరణిలోనే ఆలోచిస్తున్నాయి. పైగా కాంగ్రెస్‌కి సీట్‌లు ఇవ్వాలంటే గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం ఎంత ఉందో అన్న లెక్కలు తీస్తున్నాయి. ఈ లెక్కల ఆధారంగా చూస్తే కాంగ్రెస్‌కి తక్కువ సీట్‌లే కేటాయించే అవకాశాలున్నాయి. ఖర్గే ఒక్కరే కాస్త ముందు పడి ఈ సీట్‌ల లెక్కల్ని తేల్చేందుకు గట్టిగానే ప్రయత్నిస్తున్నారు కానీ...కాంగ్రెస్‌లో మిగతా నేతలెవరూ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. అటు అమ్ ఆద్మీ పార్టీతోనూ విభేదాలు పక్కన పెట్టి కలిసి నడవడం అంత సులువేమీ కాదు. పంజాబ్‌లో ప్రస్తుతం అప్ ప్రభుత్వమే ఉంది. ఇక్కడ కాంగ్రెస్‌కి మంచి క్యాడర్ ఉంది. అందుకే ఇక్కడ ఎక్కువ సీట్‌లలో పోటీ చేయాలని అశ పడుతోంది. కానీ...ఇప్పటికే అధికారంలో ఉన్న అప్ అ అవకాశం ఇస్తుందా అన్నది స్పష్టత లేదు. మరో 15-20 రోజుల్లో అంతా సెటిల్ చేసేస్తాం అని ఖర్గే చాలా ధీమాగా చెబుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ ఇన్ని సమస్యలు ఎదురవుతుంటే ఖర్గే ఏ కాన్ఫిడెన్స్‌తో అలా చెబుతున్నారన్నది ఆసక్తికర విషయం. అలా అని అయనను తక్కువ అంచనా వేయడానికీ వీల్లేదు. కొన్ని చోట్ల తగ్గినా సరే..కూటమిగా నిలబడడం మంచిదనే ఆలోచనలో ఉన్నారేమో. ఎందుకంటే...కూటమిలో లుకలుకలు మొదలైతే ముందుగా ఆ అపవాదు మూటగట్టుకోవాల్సింది కాంగ్రెస్ పార్టీయే.



**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి :** ఖమ్మం ఎంపీ టికెట్ హాట్ టాపిక్ గా మారింది. అధికార పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థి ఎవరు.? అనే అంశంపై రాజకీయ పెద్దల నుంచి సాధారణ పౌరుల వరకు చర్చనీయాంశమవుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న ఖమ్మం జిల్లా రాజకీయంగా ఎప్పుడూ వైవిధ్యతను కలిగి ఉంటుంది. మిక్స్‌డ్ కల్చర్ గా కనిపించే ఖమ్మం జిల్లా రాజకీయాలు రెండు రాష్ట్రాల ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది నియోజకవర్గాలు ఉండగా తొమ్మిది స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ కేతనం ఎగురవేసి గత అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ముచ్చెమటలు పట్టించింది. తాజాగా పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థి ఎవరనే చర్చ సాగుతోంది. గత ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో ఎంపీ అభ్యర్థి ప్రచారం జరుగుతోంది. మధిర నియోజకవర్గం నుంచి గెలుపొందిన భట్టి విక్రమార్క రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవిని పొందారు. అలాగే మరో ఇద్దరు దిగ్గజాలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కీలకమైన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖలు దక్కగా, తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ మంత్రిగా కొలువుదీరారు. అయితే ఈ ముగ్గురు నేతలు సైతం తమ అనుయాయులను ఎంపీ అభ్యర్థిగా నిలిపేందుకు పావులు కదుపుతున్నట్లు సమాచారం. భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయబోతున్నారన్న వార్తలు ఇటీవల హల్చల్ చేశాయి. అలాగే సామాజిక మాధ్యమాల్లో, కొన్ని దిన పత్రికల్లో సైతం తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు యుగంధర్ ఖమ్మం ఎంపీగా పోటీ పడుతున్నారని వార్తలు వచ్చాయి. ఇక మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సైతం ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్నట్లు పలు పత్రికలు కథనాలను ప్రచురించాయి. గడిచిన రెండు, మూడు పర్యాయాల నుంచి ఎన్నికలు సమీపిస్తున్న ప్రతిసారీ అ వ్యాపారవేత్త పేరు తెరపైకి వస్తుంది. ఎన్నికలు ముగిశాక అ పేరు ఎక్కడా వినిపించదు. ఈసారి కూడా ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఖమ్మం నగరానికి చెందిన తన ఫ్లేట్ మార్చివేశారు. ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ మంత్రులతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వైనం చర్చకు కారణమైంది. కాంగ్రెస్ తరపున పోటీ పడేందుకు కొత్త ముఖాలు తెరపైకి వస్తుండగా ఇక్కడ ఎంపీగా గెలుపొంది కేంద్ర మంత్రి పదవిని సైతం అలంకరించిన మాజీ మంత్రి రేణుకా చౌదరి పరిస్థితి ఏంటన్న చర్చ కూడా జరుగుతుంది. ఖమ్మం ఆడపడుచుగా చెప్పుకునే రేణుకా చౌదరి చాలా ఏళ్లుగా ఖమ్మం కేంద్రంగా రాజకీయాలు నెరిపారు. తాజాగా అమె సైతం మరోసారి ఖమ్మం నుంచి పోటీ చేసేందుకు టికెట్ కోసం ఢిల్లీ స్థాయిలో పావులు కదుపుతున్నట్లు స్పష్టమవుతుంది. 2019 ఎన్నికల్లో రేణుక ప్రస్తుత బీఆర్ఎస్ ఎంపీ నామ నాగేశ్వరరావు చేతిలో పరాజయం పొందారు. ఈసారి రాష్ట్రం అంతటా కాంగ్రెస్ హవా కొనసాగుతున్న నేపథ్యంలో అమె ఖమ్మం టికెట్ కోసం అధిష్టానం వద్ద గట్టి పట్టు పట్టే అవకాశం కనిపిస్తోంది. ఇలా మాజీ మంత్రి రేణుక తో పాటు తాజా మంత్రుల అనుయాయులు, వ్యాపారవేత్తలు సైతం ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీపడేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఇంతటి పోటీ నేపథ్యంలో అసలు అధిష్టానం మదిలో ఎవరు ఉన్నారన్నదే వేచి చూడాల్సిన అంశంగా మారింది.

# పందెంకోళ్లకు పెరుగుతున్న గిరాకీ



## ఏటేటా పందాలకు తగ్గని జోరు
## బలవర్ధక ఆహారంతో ప్రత్యేక శిక్షణ

**భీమవరం, యదార్థవాది ప్రతినిధి :** పండుగకు మరో వారం రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఇప్పటి నుంచే కోడి పందాలు చూసే వారితో పాటు.. నిర్వహించేవారు.. పందాలు కాసేవారు కూడా ఉత్సుకతతో నిరీక్షిస్తున్నారు. సంక్రాంతి వస్తుందంటే సొంతూరుకు ఎప్పుడు వెళదామా...కోడి పందాలు ఎప్పుడు జరుగుతాయా అని పలువురు ఎదురుచూస్తుంటారు. సంక్రాంతి పండుగ సంస్కృతిలో కోడి పందాలు భాగమయ్యాయి. పండుగ మూడు రోజులు పందెంరాయుళ్ల హడావుడి అంతాఇంతా కాదు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో కోడి పందాలకు సన్నద్ధమవుతున్నారు. వివిధ రకాల జాతుల కోడిపుంజులను లక్షలు పెట్టి కొనుగోలు చేస్తారు. అదే స్థాయిలో వాటికి బలవర్ధకమైన ఆహారం అందజేస్తారు. అంతేగాక వాటికి ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తుంటారు. బరిలో నిలిచేప్పుడు పుంజులు తొందరగా అలిసిపోకుండా ఎంతసేపైనా ప్రత్యర్థి పుంజును ఢీకొనేలా వాటికి శిక్షణ ఇస్తారు. ఒక్కో పుంజుకు రోజుకు వంద నుంచి రూ.1000 వరకు ఖర్చు చేస్తారు. పందానికి తయారయ్యే పుంజులకు రూ.50 వేల నుంచి లక్ష రూపాయలకు పైనే ఖర్చు చేస్తారు. పందెపు కోళ్లను తయారు చేయటంలో నిర్వాహకులు తీసుకునే జాగ్రత్తలు చూస్తే ఆశ్చర్యం చెందాల్సిందే. ఇలా సిద్ధమైన ఒక్కో పుంజు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. పందాలు వేసే కోడి పుంజుల్లో తెల్ల నెమలి, కోడి నెమలి, గౌడ నెమలి, కాకి డేగ, నెమలి కక్కెర, నల్ల కక్కెర, రసంగి, గాజు కక్కురాయి, అబ్రాస్, ఎర్రడేగ వంటి జాతులు ఉంటాయి. నిత్యం కోళ్లకు బలమైన ఆహారంతో పాటు వ్యాయామం చేయించి సంక్రాంతి పండుగ ఎప్పుడు వస్తుందా, కోడి పందాలు ఎప్పుడు వేద్దామా అనే రీతిలో పుంజులను తయారు చేస్తారు. కోడి రంగు, జాతిని ఎంపిక చేసి అ రోజున ఏ పుంజుతో పందెం వేయాలో ప్రణాళికలు రూపొందించే పనిలో ప్రజలు నిమగ్నమయ్యారు. సంక్రాంతి పందాలకు ఏర్పాట్లు కోళ్లను సిద్ధం చేస్తున్న సంరక్షకులు పుంజులకు బలవర్ధకమైన ఆహారంతో పాటు శిక్షణ ఇచ్చి రెడీ చేస్తున్నారు. సంక్రాంతి.. అంటే రైతుల పండుగ. సంక్రాంతి నెల ప్రారంభం నుంచి పల్లెల్లో సందడే సందడి. ముంగిళ్లు రంగవల్లులతో నిండిపోతుంది. అయితే కొందరికి మాత్రం పందాల సంబరం. ఎప్పుడా ఎప్పుడా అని ఎదురు చూస్తోన్న సంక్రాంతి పర్వదినం సమీపిస్తోంది. దీంతో పందెంరాయుళ్లు కోడి పందాలకు సిద్ధమవుతున్నారు. తీర ప్రాంతంలో బరులతో పాటు కోళ్లను కూడా సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పందాల కోళ్లకు ప్రత్యేక శిక్షణ, ఆహారం అందజేస్తున్నారు. ఇలా సిద్ధమైన కోళ్ల కోసం పందెం రాయుళ్లు పోటీపడుతున్నారు. పండుగ మూడు రోజుల సమయంలో పందాలు భారీగా వేసేందుకు తీరప్రాంత ప్రజలు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే దూర ప్రాంతాల్లోని బంధువులు, స్నేహితులకు అహ్వానాలు కూడా పంపారు. గ్రామాల్లో కుటుంబం, బంధువుల సమక్షంలో కోడి పందాలు వేసుకునేందుకు ఇప్పటి నుంచే పలువురు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పందాలకు జిల్లావాసులే కాకుండా తెలంగాణరాష్ట్రం నుంచి కూడా పెద్దసంఖ్యలో పందెంరాయుళ్లు తరలివస్తుంటారు. అయితే పండుగకు ఐదు నెలల ముందు నుంచే పందెం కోళ్లను సిద్ధం చేస్తారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

*-అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి*
*-సరైన పత్రాలు లేని 47 ద్విచక్ర వాహనాలు, కార్, ఆటో స్వాధీనం*



**రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల డిఎస్పి ఉదయ్ రెడ్డి అధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతురెడ్డి పల్లె గ్రామంలో బుధవారం రోజు ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిఎస్పీ మట్లాడుతూ.. ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ అఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ, గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుం దని, నేర రహిత గ్రామలుగా చేయలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యంతోనే ఈ యొక్క కార్యక్రమనీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాల ను, పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలాలచే విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 47 ద్విచక్ర వాహనాలు, 01 కార్, 01 ఆటో సీజ్ చేయడం జరిగిందని సబంధించిన వాహన దారులు సరైన పత్రాలు చూపించివాహనాలుతీసుకవేళ్ళవచ్చు అన్నారు. అదేవిధంగా గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిని గుర్తించి మీద కేసులు నమోదు చేయడం జరిగిందని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు అర్సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో, నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానీ తరుచుగా నిర్వహిస్తామని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయిన గాంజా, గుడుంబా రవాణా విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ లు శశిధర్ రెడ్డి, సదన్ కుమార్ ఎస్.ఐ లు రమాకాంత్, వేకటేశ్వర్లు, మహేష్, నవత, మల్లేశం, డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరుణామయ స్కూల్ విద్యార్థినికి మొదటి బహుమతి

**నంద్యాల, యదార్థవాది ప్రతినిధి :** పట్టణంలోని బాలాజీ కళ్యాణ మండపంలో ఈరోజు సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కరుణామయ స్కూల్, పుసులురు బ్రాంచ్ కి చెందిన విద్యార్థిని సౌధామిని అత్యంత ప్రతిభా, పాటవాలు చూపించి శ్లోకాలను అత్యద్భుతంగా పఠించిందని నిర్వాహకులు తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఉదయ్ శంకర్ సౌదామికి మొదటి బహుమతిప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాలుగేళ్ల కుమారుడిని హత్య చేసిన కేసులో బిగ్ ట్విస్ట్..

బెంగళూరు,: మహిళా వ్యాపారవేత్త తన నాలుగేళ్ల కుమారుడిని హత్య చేసి, ట్యాక్సీలో గోవా నుంచి కర్ణాటకకు వెళ్తున్న క్రమంలో పోలీసులు ఆమెను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. నిందితురాలు సుచనా సేథ్ బెంగళూరుకు చెందిన మైండ్‌ఫుల్ ఏఐ ల్యాబ్ అనే ఓ స్టార్టప్ కంపెనీ సీఈవోగా పోలీసులు గుర్తించారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. నాలుగేళ్ల చిన్నారి హత్యకు గల అసలు కారణాన్ని పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. తన బిడ్డను తన చేతులతోనే ఎందుకు చంపుకుందో ఎట్టకేలకు సుచన బయటపెట్టింది. కలంగుటే పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పరేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం..కర్ణాటకలోని బెంగళూరుకు చెందిన సుచనా సేత్), వెంకట్ రామన్‌కు 2010లో వివాహం జరిగింది. ఈ దంపతులకు 2019లో ఓ మగబిడ్డ జన్మించింది. అయితే 2020లో కొన్ని కారణాల రిత్య ఈ జంట విడాకులు తీసుకుని ఎవరికి వారు వేరువేరుగా జీవనం సాగిస్తున్నారు. అయితే గురువారం తన బిడ్డను కలుసుకునేందుకు కోర్టు తండ్రికి అనుమతిచ్చింది. కానీ తన మాజీ భర్త తన కొడుకును కలుసుకోవడం సుచనకు ఏ మాత్రం ఇష్టం లేదు. భర్త తన బిడ్డను కలవడానికి ముందే అమె బిడ్డను హతమార్చింది. కాగా మైండ్‌ఫుల్ ఏఐ ల్యాబ్ అనే స్టార్టప్ ఫౌండర్, సీఈవో సుచన సేథ్ గోవాలోని ఓ హోటల్‌లో గత శనివారం బస చేసింది. 2 రోజుల తర్వాత హోటల్ నుంచి బెంగుళూరు వెళ్లేందుకు సూట్ కేస్‌తో బయల్దేరింది. ఆమెతో వచ్చిన చిన్నారి ఎక్కడుందని హోటల్ సిబ్బంది అమెను అడిగారు. అప్పుడు సుచన తన కుమారుడిని బంధువుల ఇంటికి పంపించానని అబద్ధం చెప్పి ట్యాక్సీలో బెంగళూరు వెళ్లిపోయింది. దీంతో అనుమానం వచ్చిన హోటల్ యజమాని గదిని శుభ్రం చేసేందుకు వెళ్లగా అక్కడ రక్తపు మరకలు కనిపించాయి. షాక్‌కు గురైన సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హోటల్ సిబ్బంది గోవా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సుచన ప్రయాణిస్తున్న టాక్సీ డ్రైవర్‌కు ఫోన్ చేశారు. హైవేకి సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ వద్ద కారు అపమని సూచించారు. పోలీసుల సూచనల మేరకు 4వ నెంబరు జాతీయ రహదారిపై ఐమంగల్ స్టేషన్ సమీపంలో డ్రైవర్ టాక్సీని ఆపి నిందితురాలు సుచనను ఐమంగల్ పోలీసులకు అప్పగించారు. కారులో తనిఖీ చేయగా సూట్‌కేస్‌లో చిన్నారి మృతదేహం లభ్యమైంది. చిన్నారి మృతదేహాన్ని మార్చురీకి తరలించి, నిందితురాలు సుచనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## సంక్రాంతి వేడుకల సందర్భంగా ఆప్కో లో 30శాతం రాయితీతో వస్త్ర విక్రయాలు

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి :** రాష్ట్రంలోని అన్ని ఆప్కో విక్రయశాలల్లో సంక్రాతి పండుగ సందర్భంగా సరికొత్త వస్త్రశ్రేణిపై 30శాతం ప్రత్యేక రాయితీ అమలు చేస్తున్నట్లు చేనేత జౌళిశాఖ కమిషనర్, ఆప్కో వైస్ ఛైర్మన్, ఎండి ఎంఎం నాయక్ తెలిపారు. ఎంపిక చేయబడిన వస్త్రశ్రేణిపై 50 వరకు ప్రత్యేక రాయితీని ఇస్తున్నామన్నారు. ఈ అవకాశం ఈనెల 21 అదివారం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థగా చేనేత కళాకారుల ఉన్నతికి పాటు పడుతున్న ఆప్కో రాష్ట్రం లోని చేనేత వస్త్రాభిమానుల కొరకు తగ్గింపు ధరలలో ఆధునిక వెరైటీలను సిద్ధం చేసిందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత కళాకారులు చేనేత మగ్గాలపై నేసిన, నాణ్యమైన, పేరెన్నికగల వెంకటగిరి , మంగళగిరి , మాధవరం , చీరాల, ఉప్పాడ, పట్టు, కాటన్ చీరలు, మదనపల్లి, ధర్మవరం పట్టు చీరలు , పోలవరం , అంగర, బందరు, రాజమండ్రి మోరి కాటన్ ఫాన్సీ చీరలు, తువాళ్ళు, ధోవతులు, లుంగీలు అందుబాటులో ఉన్నాయన్నారు. మహిళలు, పురుషులు, పిల్లలకు అవసరమైన రెడీమేడ్ గార్మెంట్స్, లాల్చీ పైజమా, మోడీ జాకెట్స్, డ్రెస్ మెటీరియల్స్ కూడా సంక్రాంతి రాయితీ లభిస్తుందని, చేనేత వస్త్రాభిమానుజీనీ సమీప ఆప్కో విక్రయశాలలను దర్శించి ఈ సంక్రాతి పండుగను ఆప్కో వస్త్రాలతో జరుపుకొని నేత కార్మికులకు చేయూత నివ్వాలని నాయక్ తెలిపారు. అప్కో చేనేత వస్త్రాలు ఆన్లైన్ లో కూడా అందుబాటులో ఉన్నాయని లిలిలి.జీజూఇనీటజీఎతీతిఇబ.ఇనీఎ వెబ్సైటును సందర్శించటం ద్వారా కోరుకున్న వస్త్రాలను నేరుగా ఇంటికే అర్డర్ చేయగలిగే అవకాశం ఉందని వివరించారు.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : హైదరాబాద్ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇటీవల అకస్మాత్తుగా రక్తపోటు ఎక్కువై భర్త హఠాన్మరణం పాలవడాన్ని తట్టుకోలేక భార్య ఆత్మహత్యకు పాల్పడింది. భర్త మరణంతో తీవ్రంగా కుంగిపోయి చివరికి ఉసురు తీసుకుంది. మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది.సీఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రహీంపురాకు చెందిన అమన్‌కుమార్ సింగ్ (36), అప్పర్ ధూల్‌పేట ఆరాంఘర్‌కాలనీకి చెందిన అస్మిత (31) భార్యాభర్తలు. వీరికి రోనక్, రిత్విక్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. గచ్చిబౌలిలో ప్రైవేటు ఉద్యోగం చేసే అమన్‌కుమార్ సింగ్ గత నెల 26న రాత్రి ఒక్కసారిగా బీపీ ఎక్కువై బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందాడు.అప్పటినుంచి 15 రోజులుగా అస్మిత మానసిక వేదనను అనుభవించింది. భర్త ఫొటోను దగ్గర పెట్టుకొని బాధపడింది. చివరికిమనస్తాపంతోమంగళవారం సాయంత్రం ఆరాంఘర్ కాలనీలోని పుట్టింట్లో చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అభ్యర్థులను మార్చేలా ముందుకు సాగుతున్నారు. మొత్తంగా రాజకీయ వేడి అంతా ఇంతా అనకుండా సాగుతోంది. గత ఐదేళ్ల జగన్ పాలనలో ప్రజలకు పందేరాలు తప్ప కనీసం రోడ్లను కూడా పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. అలాగే రాజధాని అన్నది లేకుండా ఈ కాలం గడిచింది. ఇక ఈ రెండునెల్లలో ఏం చేసినా చెల్లుబాటు కాదు. అమరావతిని అడ్రస్ లేకుండా చేయడం ద్వారా జగన్ తన పంతాన్ని నెరవేర్చారు. రాజధాని రగడను కమ్మ,రెడ్ల మధ్య పోరాటంగా చిత్రీకరించడంతో ఇప్పుడు రాజధాని లేని ఎపికి పెట్టుబడులు రావడం అన్నది అనుమానంగా మారింది. దావోస్ లాంటి సదస్సుల్లో పాల్గొని ఎపిని మరింతగా ముందుకు తీసుకుని వెళ్లాల్సిన సమయంలో ప్రజలు చేస్తున్న ఆందోళనలను కేవలం చంద్రబాబు, ఆయన అనుచరులు సేకరించిన భూ సమస్యగా చిత్రీకరించి ముందుకు సాగడంతో సమస్య మరింత జటిలం అయ్యింది. కోర్టు తీర్పులను ఖాతరు చేయకుండా సాగారు. ఈ అంశాన్ని కూడా తెలుగుదేశం–జనసేన కూటమి తమ ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావించే అవకాశం ఉంది. జనవరి 5 నుంచి టిడిపి ఎన్నికల సభలకు కార్యాచరణ ప్రకటించింది. సిఎం వైఎస్ జగన్,ఆయన మంత్రులు కూడా దూరాలోచన లేకుండా రాజధానిపై తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని వస్తున్న విమర్శలను ఖాతరు చేయడం లేదు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం వేరు.. రాజధానిని నిర్మించుకోవడం వేరన్న కనీస విషయ పరిజ్ఞానం

ఆదాయాలపై దృష్టి పెట్టక పోవడం వల్ల రాష్ట్రం దివాళా తీయడం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణలోనూ మేడిపండు చందంగా కనిపించింది. ఇప్పుడు అప్పులకుప్పలు కనిపిస్తున్నాయి. జగన్ అధికారం చేపట్టిన నాటినుంచే ..రాష్ట్రానికి అధికారిక రాజధాని ఏదో చెప్పకుండా మూడు ప్రాంతాల అభివృద్ధి అంటూ వివాదాలకు తెరతీసారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రాజధాని మూడు ప్రాంతాల్లో ఉండాల్సిన అవసరం లేదు. సహజ సిద్ధంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ పట్టణాన్ని ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా చెబుతున్న ప్రభుత్వం మున్ముందు విశాఖనే ప్రధాన రాజధానిగా ప్రకటించి.. సాగివున్నా సమస్య వచ్చేది కాదు. ఇప్పటికే వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మాణాలు పూర్తిచేసిన అమరావతి పేరుకు మాత్రమే రాజధానిగా ఉంటుందని స్పష్టం అయ్యింది. రాజధాని మార్పు విషయంలో వివాదం ముసురుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మౌనం వహించింది. జగన్మోహన్‌రెడ్డి పూర్తిగా అప్రతిష్ఠపాలయ్యేలా చూడాలని బిజెపి మౌనం వహిస్తుందా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సేవలరంగం విస్తరించడంతో జాతీయ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీలన్నీ హైదరాబాద్ లో కొలువుదీరాయి. ఆయా కంపెనీలకు హైదరాబాద్‌లో వందల ఎకరాలను కేటాయించడంతో అవి మరింతగా విస్తరణ పథకాలతో ముందుకు సాగుతున్నాయి. దీంతో హైదరాబాద్ ఆదాయం మరింతగా పెరగడంతో తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయంలో ఢోకా



లేకుండా పోయింది. అమరావతిని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా చంద్రబాబు ప్రభుత్వం మార్చివేసిందని ఇప్పుడు విమర్శిస్తున్నవారు గతంలోనూ, ఇప్పుడూ హైదరాబాద్‌లో ఏమి జరుగుతున్నదో ఒకసారి గుర్తుచేసుకోవాలి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్‌లోని భూములనే పెట్టుబడిగా వాడారు. అంతేగానీ ఇతర ప్రాంతాల నుంచి ఆదాయాన్ని తెచ్చి హైదరాబాద్ అభివృద్ధికి ఖర్చు చేయలేదు. సరికదా ఇక్కడ రియల్ వ్యాపారం విస్తరించడంతో కూడా ఆదాయం భారీగాపెరిగింది. ఏ నగరమైనా అభివృద్ధి చెందినప్పుడు భూముల ధరలు పెరగడం సహజం. అలాంటప్పుడు ప్రభుత్వ భూముల ధర కూడా పెరుగుతుంది. ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. అలా హైదరాబాద్‌లో భూములు కొనుగోలు చేసినవారు కూడా లాభపడ్డారు. రాజధానికి 33 వేల ఎకరాల భూమి ఎందుకు అని ప్రశ్నించినవారు, అమరావతిని తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేసుకుంటే సరిపోతుంది. అమరావతి నిర్మాణానికి లక్ష కోట్లు కావాలి.. ప్రభుత్వం వద్ద అంత డబ్బు లేదని అన్నవారు..ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పుకోవాలి. పాలకుల సంకుచిత ధోరణి ఎపికి శాపంగా పరిణమించింది. కేంద్రంలోని బిజెపి అనుసరించిన చేతకాని తనం కూడా తోడయ్యింది.

# పథకాల రద్దు... ఆందోళనలో గులాబీలు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : ప్రజలకు లబ్ధి కలిగిస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ ఆరోపించింది. ఈ మేరకు ఆ పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్ రావు? ప్రకటన చేశారు. ప్రజలకు లబ్ధి కలిగించే సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయటాన్ని ఖండిస్తూ? నిరసన కార్యక్రమాలు చేపడుతామని చెప్పారు. గృహలక్ష్మి, దళిత బంధు, గొర్రెల పంపిణీ వంటి లబ్ధిదారుల తరపున ప్రభుత్వం పైన ఒత్తిడి తెస్తామన్నారు.దళిత బంధు, గొర్రెల పంపిణీ రద్దు చేయడం అంటే బలహీనవర్గాలకు, దళితులకు తీరని ద్రోహం చేసినట్లే అని కేటీఆర్, హరీశ్ రావు అన్నారు. పట్టణాలకు గత ప్రభుత్వం కేటాయించిన నిధులు, ఆర్అండ్ బి, పంచాయితీ రాజ్ రోడ్ల వంటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా రద్దు చేస్తున్నదని విమర్శించారు. శుక్రవారం పార్టీ శాసనసభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇంఛార్జిలతో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్, హరీశ్ రావు మాట్లాడారు."కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ ప్రారంభించిన అనేక పథకాలను కేవలం రాజకీయ అక్కసుతో రద్దు చేసుకుంటూ వెళుతోంది. గత పది సంవత్సరాలలో లక్షలాదిమందికి ఉపయోగపడి, వారి జీవితాల్లో మార్పు తెచ్చిన కార్యక్రమాలను సైతం కేవలం రాజకీయ దురుద్దేశంతో పక్కన పెడుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఏ పార్టీ ఉన్న, ప్రభుత్వం అనే వ్యవస్థ శాశ్వతం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు గత ప్రభుత్వం అనుమతులు, నిధులు ఇచ్చిన రోడ్లు, భవనాల వంటి ప్రజా ప్రయోజన మౌలిక వసతులను సైతం రద్దు చేస్తున్నది. ఇప్పటికే గృహలక్ష్మి కార్యక్రమాన్ని రద్దు చేస్తూ జీవో ఇచ్చింది. అయితే గృహలక్ష్మి కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయి అధికారిక పత్రాలు అందుకున్న వారి పరిస్థితి ఏంటో ప్రభుత్వం తెలియజేయాలి. ఇప్పటికే లబ్ధిదారులు ప్రభుత్వం అందించిన అధికారిక పత్రాలు ఆధారంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల ప్రయోజనాలకు లబ్ధి కలిగించే ఏ కార్యక్రమాన్ని వ్యతిరేకించినా, రద్దు చేసినా బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున నిలబడుతుంది. దీంతోపాటు గొర్రెల పంపిణీ ద్వారా లక్షలాదిమంది యాదవుల కుటుంబాల్లో ఆర్థిక భరోసా కలిగింది. ఇలాంటి కార్యక్రమాన్ని కూడా రద్దు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తున్నది. బలహీన వర్గాల్లో కీలకమైన యాదవ సామాజిక వర్గానికి ఆర్థిక భరోసా కలిగించే ఈ కార్యక్రమాన్ని రద్దు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తాము. ఇప్పటికే ఈ పథకంలో భాగంగా తమ వాటాగా చెల్లించాల్సిన డిడిలు కట్టిన వారికి వెంటనే ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేయాలి. దళిత బంధు కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం రద్దు చేయాలని అలోచిస్తున్నది. ఎన్నికల్లో దళిత బంధు కార్యక్రమాన్ని మరింతగా విస్తరించి 12 లక్షలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీకి కట్టుబడి, ఇప్పటికే ఎంపికైన లబ్ధిదారులకు దళిత బంధు ప్రకారం 10 లక్షలైనా ఇవ్వాలి లేదా కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు 12 లక్షల రూపాయలైనా వెంటనే అందించాలి. దళిత బందుకు ఎంపికైన వారికి వెంటనే నిధులు చెల్లించి వారి యూనిట్లు ప్రారంభం అయ్యేలా చూడాలి" అని కేటీఆర్, హరీశ్ రావు డిమాండ్ చేశారు.సంక్షేమ కార్యక్రమాల అమలుపైన కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో లబ్ధిదారులకు అండగా నిలబడేలా నిరసన కార్యక్రమాలను పార్టీ తరఫున చేపడుతామన్నారు కేటీఆర్, హరీశ్ రావు. "లబ్ధిదారుల కోసం పార్టీ ఎమ్మెల్యేలు, పార్టీ మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జీలు ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచిస్తున్నాం. కేవలం సంక్షేమ కార్యక్రమాలను మాత్రమే రద్దు చేయడం కాకుండా... గత ప్రభుత్వం పట్టణాలకు, గ్రామాలకు మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఈ ప్రభుత్వం రద్దు చేస్తున్నది. మునిసిపాలిటీలకు టియుఎఫ్ఐడిసి మరియు ఇతర సంస్థల ద్వారా శాఖ ద్వారా అందించిన అభివృద్ధి నిధుల మంజూరిని రద్దు చేస్తున్నది. ఇప్పటికే ఈ నిధులకు సంబంధించిన టెండరింగ్ ప్రక్రియ ప్రారంభం కూడా అయింది. రోడ్లు, భవనాలు, ఇతర పౌరవసతుల కార్యక్రమాలు ప్రారంభం కావాల్సి ఉన్న నేపథ్యంలో వీటిని రద్దు చేయడం దుర్మార్గం. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్ల మంజూరు ని కూడా ఈ ప్రభుత్వం రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నది. ఇలా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసుకుంటూ వెళుతున్న తీరుపైన ప్రజలను మరింత చైతన్యవంతం చేయాలి" అని ఇద్దరు నేతలు దిశానిర్దేశం చేశారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన న్యాయ సంహిత చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

**లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**
**కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నా మోడి**
**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి.దివాకర్**



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, యదార్థవాది ప్రతినిధి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కేంద్ర న్యాయ సంహిత చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని,లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి. దివాకర్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున ఏఐటీయూసీ అధ్వర్యంలో చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుచు ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్లు సమ్మె చేయడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకె మేలు చేయడానికి ప్రయత్నిస్తుందని అన్నారు, నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు,చట్టంలోని హిట్ అండ్ రన్ వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు ఈ చట్టం అమల్లోకి వస్తే డ్రైవర్లకు క 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఏడు లక్షల జరినామ విధిస్తుందని అన్నారు ఇది కార్మిక వ్యతిరేక విధానాలకు అవలంబిస్తుందని అన్నారు .అలాగే కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్పొరేట్లకు మేలు చేయడానికి, కార్మిక చట్టాలను మార్చాలని అన్నారు, 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు న్యాయస్థానం తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని కొత్తగా నూతనంగా తీసుకొచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో ఏఐటియు అధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు మాధుసూదన్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలేష్, కార్యదర్శి షఫీ,నాయకులు తిరుపతి, సంతోష్, మల్లేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బంగారం, వెండిధరల్లో హెచ్చుతగ్గులు

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



ముంబై, : ప్రపంచ దేశాల్లో పసిడి ధరలపైనే మనదేశంలోనూ బంగారం ధరలు ఆధారపడి వున్నాయి. పసిడి, వెండి, ప్లాటినం సహా అలంకరణ లోహాల ధరలు ప్రతిరోజూ మారుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే అనేక పరిణామాల మీద ఈ మార్పులు ఆధారపడి ఉంటాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరగడం లేదా తగ్గడం వల్ల మన దేశంలో ధరలు మారుతుంటాయి. ప్రపంచ మార్కెట్ లో అలంకరణ లోహాల రేట్లు పెరగడానికి, తగ్గడానికి చాలా కారకాలు పని చేస్తాయి. ద్రవ్యోల్బణం, ప్రపంచ కేంద్ర బ్యాంకుల వద్ద బంగారం నిల్వలు, వడ్డీ రేట్ల పెరుగుదల లేదా తగ్గుదల, వివిధ జ్యువెలరీ మార్కెట్ల లోని డిమాండ్‌లో హెచ్చుతగ్గులు వంటి ఎన్నో అంశాలు అలంకరణ లోహాల ధరలను ప్రభావితం చేస్తాయి. యూఎస్ ఇన్‌ఫ్లేషన్ డేటా మీద పెట్టుబడిదార్లు దృష్టి పెట్టడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి రేటు స్టెడీగా కదులుతోంది. ప్రస్తుతం, ఔన్స్ అంటే 28.35 గ్రాముల బంగారం ధర 2,035 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో 10 గ్రాముల అర్నమెంట్ బంగారం (22 కేరెట్లు) ధర 100 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 100 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 80 రూపాయల చొప్పున పతనమయ్యాయి. కిలో వెండి రేటు రూ. 200 పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి రేట్లు హెచ్చుతగ్గుదలతో కొనసాగు తున్నాయి. హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 57,700 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర 62,950 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 47,210 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో 78,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల అర్నమెంటు బంగారం ధర ? 57,700 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర ? 62,950 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 47,210 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర ? 78,000 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్‌లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర ఇవాళ 58,200 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 63,490 కి చేరింది. కోయంబత్తూలోనూ ఇదే రేటు అమల్లో ఉంది. ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర 57,700 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 62,950 కి చేరింది. పుణెలోనూ ఇదే రేటు అమల్లో ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 57,850 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 63,100 గా నమోదైంది. జైపూర్, లఖ్‌నవూలోనూ ఇదే రేటు అమల్లో ఉంది.కోల్‌కతా 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 57,700 గా, 24 క్యారెట్ల బంగారం ధర 62,950 గా ఉంది. నాగ్‌పూర్‌లోనూ ఇదే రేటు అమల్లో ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 57,700 గా, 24 క్యారెట్ల బంగారం ధర 62,950 గా ఉంది. మైసూరులోనూ ఇదే రేటు అమల్లో ఉంది.కేరళలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 58,000 గా, 24 క్యారెట్ల బంగారం ధర 63,050 గా ఉంది. భువనేశ్వర్‌లోనూ ఇదే రేటు అమల్లో ఉంది. దుబాయ్‌లో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 52,088.31 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 56, 273.47 వద్దకు చేరింది. షార్జా, అబుదాబిలో ఇవే రేట్లు అమల్లో ఉన్నాయి. మస్కట్‌లో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 53,986 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 56,577.33 వద్దకు చేరింది. కువైట్‌లో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 53,279.24 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 56,389. 45 వద్దకు చేరింది. మలేసియాలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర ఇవాళ 54,216.70గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 56,542.83 వద్దకు చేరింది. సింగపూర్‌లో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 52,851.37 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 58,855.79 వద్దకు చేరింది. అమెరికాలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 52,340.27 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 56,909.66 వద్దకు చేరింది.

## లారీ బీభత్సవం.. తప్పిన పెను ప్రమాదం

వికారాబాద్, యదార్థవాది ప్రతినిధి : అదుపు తప్పిన లారీ బీభత్సం సృష్టించింది. సిమెంటు లోడ్ తో ఉన్న లారీ రెండు ద్విచక్ర వాహనాలు, ఒక కారు , ప్రహరీ గోడకు ఢీకొంది.ప్రయాణికులు భయభ్రాంతులకు గురైయారు. అదృష్టవశాత్తూ వాహనాలపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో సంఘటన జరిగింది. స్కూల్ కు వెళ్లే సమయంలో జరగడంపై ప్రయాణికులు అంతా భయభ్రాంతులకు గురయ్యారు

## పశ్చిమలో కోడిపందాలపై నీలినీడలు

**పందాలు నిర్వహించకుండా పోలీసుల ఆదేశాలు**

భీమవరం, యదార్థవాది ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి పండుగ అంటేనే కోడిపందాలు. ఈ పండుగ సందర్భంగా దాదాపు ఆ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కోడిపందాలు నిర్వహిస్తారు. అయితే ఈసారి పశ్చిమగోదావరి జిల్లాలో కోడిపందాల నిర్వహణపై నీలినీడలు కమ్ముకున్నాయి. జిల్లాలో కోడిపందాలు నిర్వహించకూడదని అక్కడి పోలీసులు ఆదేశాలు జారీచేశారు. ఆదేశాలు మీరిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతేగాక పందాల నిర్వహణ కోసం ఇప్పటికే సిద్ధం చేసిన కోడిపందాల బరులను పోలీసులు ధ్వంసం చేశారు. గత ఏడాది కోడిపందాలు, ఇతర జూదాల్లో పాల్గొన్న 400 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కోడిపందాలకు స్థలాలు ఇచ్చేవారిపై కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ మేరకు కోడిపందాలకు స్థలాలు ఇస్తున్న యజమానులకు పోలీసులు నోటీసులు పంపుతున్నారు.

అనంతరం ఈయనను గిద్దలూరు జనసేన పార్టీ ఇంఛార్జిగా అధినేత పవన్ కళ్యాన్ నియమించారు. టీడీపీ, జేఎస్పీల మధ్య పొత్తు లేనంత వరకు ఈ ఇద్దరు ఇంఛార్జీలు ఎవరి పని వారు చేసుకుంటూ పోయారు. అయితే ఇటీవల ఇరుపార్టీల అధినేతలు రానున్న ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని ప్రకటించడంతో గిద్దలూరు లోని టీడీపీ, జనసేనలో విబేధాలు బయటపడుతున్నాయ్. ప్రకాశం జిల్లాలో జనసేన బలంగా ఉన్న నియోజికవర్గాల్లో గిద్దలూరు కూడా ఒకటి. అదే ఇప్పుడు అశోక్ రెడ్డి, సాయిబాబు మధ్య విభేదాలకు కారణంగా కనిపిస్తుంది. పొత్తులో భాగంగా జిల్లాలో దర్శి, గిద్దలూరు సీట్లు జేఎస్పీకు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది. దీంతో అలెర్ట్ అయిన అశోక్ బాబు వచ్చే ఎన్నికల్లో టీడీపీ నుండి తనే బరిలో ఉంటారని తన వర్గం నేతలతో ప్రచారం చేసుకుంటున్నారట. జేఎస్పీ ఇంఛార్జ్ సాయిబాబు రంగంలోకి దిగి అశోక్ రెడ్డి పై విమర్శలు ఎక్కు పెట్టారు. బాలాజీ, అశోక్ రెడ్డిల వైఖరిను ఖండించారు. అశోక్ రెడ్డి కావాలని జనసేన నేతలను దూరం పెడుతున్నారని మండపడ్డ సాయిబాబు జనసేన సొంతగా కార్యక్రమాలు నిర్వహించుకుంటుందని తేల్చేసారు. మరోవైపు టిక్కెట్ కన్ ఫర్మ్ కాకున్నా అశోక్ రెడ్డి వర్గం చేస్తున్న ప్రచారం పై జేఎస్పీ నేతలు, కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రస్తుతం గిద్దలూరు టిక్కెట్ కోసం టీడీపీ నుండి అశోక్ రెడ్డి పావులు కదుపుతుండగా జనసేన నుండి సాయిబాబుతో పాటు మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ సోదరడు ఆమంచి స్వాములు ప్రయత్నాలు చేస్తున్నట్టు సమచారం.

ముందు కోడిపందాలపై వివాదం చెలరేగు తూనే ఉంది. తమిళనాట జల్లికట్టు... మనదగ్గర కోడిపందాలు వివాదం సృష్టిస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ యేడు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ కోడి పందేలకు అడ్డుకట్ట వేయాల్సిందే అన్న అభిప్రాయాలు ఉన్నాయి. సంక్రాంతి పండగకు కోడి పందేలు నిర్వహించరాదని హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా ఆదేశాలు ఉంటాయని అంటున్నారు. తమిళనాట జల్లికట్టుకు లేని అంక్షలు కోడి పందాలకు ఎందుకని కొందరు వాదిస్తున్నారు. అసలు పందేలు ఉంటాయా ఉండవా అన్న సందేహం మరోమారు తెరపైకి వచ్చింది. అయితే కోనసీమ వాసులను ఎవరిని అడిగినా కోడిపందెం లేనిదే సంక్రాంతి లేదంటారు. కోడిపందాల మజా అంటేనే పండగ అంటారు. తమిళనాడు వాసులకు జల్లికట్టు కూడా అలాంటిదే. గతంలో జల్లికట్టుకు సంబంధించి ఎంత రాద్దాంతం జరిగిందో ప్రజలు మరచిపోయి ఉండరు. సంక్రాంతి సందర్భంగా కోడిపందేల నిర్వహణ విషయమై ఏటా ఎవరో ఒకరు కోర్టుకు పోవడం దానిపై ఉత్తర్వులు తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. ఈ ఏడాది పరిస్థితులు ఎలా ఉంటాయో అన్నది ఇప్పుడు అందరిలో ఆందోళన కలిగిస్తోంది. ఏటా కోడి పందేలు ఒక మెగా ఈవెంట్ లా మారిపోతున్నాయి. పందేలు నిర్వహిస్తున్న ప్రాంగణం అంతా బస్సులు, కార్లతో

అర్థం అవుతుంది. ఏటా జరుగు తున్న తంతును గమనిస్తే పెద్ద ఎత్తున కోడిపందాల నిర్వహిస్తున్నారని అర్థం చేసుకోవచ్చు. కోడి పందేలు నిర్వహిస్తున్న ప్రాంతాలపై అధికారులు దాడులు చేయడం కూడా ఏటా పరిపాటి వ్యవహారంగానే సాగుతోంది. బరులు లేకుండా కత్తి కట్టకుండా పందాలు నిర్వహించుకుంటే అభ్యంతరం లేదని గతంలో ఆదేశాలు కూడా వచ్చాయి. ఇదంతా మామూలే అన్న ధరోణిలో ఛోటామోటా నేతలు ఉన్నారు. అందుకే సంక్రాంతి కోడి కోసం ఎవరి ఏర్పాట్లలో వారున్నారు. ఎవరికి వారు సర్దుకు చెప్పుకుని పందెం కోళ్లను రెడీ చేస్తున్నారు. అందుకే సంక్రాంతి పందెం కోడి కూయబోతోంది. మరోవైపు పందాలపై ఇప్పటి నుంచే నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. ముందస్తు అరెస్టులు చేస్తామని అంటున్నారు. పందాలు నిర్వహించవద్దంటూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. మరోవైపు కోడి పందేల నిర్వాహకులు మాత్రం ఇప్పటికే అన్ని ప్రాంతాల్లోనూ వీటి నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రధానంగా డెల్టా, మెట్ట ప్రాంతాల్లోని నిర్వాహకులు పైరవీలు ప్రారంభించారు. సంక్రాంతి పండగ సందర్భగా జరిగే కోడిపందాలకు పశ్చిమ పెట్టింది పేరు. ఇక్కడ ఎన్ని అవాంతరాలు ఉన్నా పందాలు జరిగి తీరాల్సిందే అన్న రీతిలో సాగుతున్నారు. కోర్టు అంక్షలు ఉన్నా, పోలీసుల నిఘా పెరిగినా బరులు సిద్ధమవుతున్నాయి.

పోలీసు యంత్రాంగం హెచ్చరికలు చేస్తున్నా.. మరోపక్క నిర్వాహకులు బహిరంగం గానే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సంక్రాంతి మూడు రోజులు 13 వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో లాడ్జిలు నిండిపోతాయి. గతేడాది కోడి పందాలు నిలువరించేందుకు భోగి పండుగ రోజు పోలీసులు విశ్వ ప్రయత్నం చేసినా చివరకు రాజకీయ నాయకుల ప్రభావం ముందు నిలవలేక చేతులెత్తేశారు. ఈ ఏడాది కూడా అదే జరుగుతుందనే ప్రయత్నాల్లో పందెంరాయుళ్లు ఉన్నారు. అనేక ప్రాంతాల్లో ఇప్పటికే ప్రత్యేకంగా కోళ్లను పెంచి వాటికి ప్రత్యేక తర్ఫీదునిస్తున్నారు. సంక్రాంతి సంప్రదాయం ముసుగులో కోడిపందేలు నిర్వహించే ప్రాంతాల్లో కోడి పందేలు లేకపోతే పండగ సరదా ఏముందన్న వాదన ఉంది. ఎన్ని అవాంతరాలు ఎదురైనా భోగి రోజు మాత్రం కోడికి కత్తి కట్టాల్సిందే. ఇతర జిల్లాల నుంచి వచ్చే పందేగాళ్లకు తగిన సమాచారాన్ని ఎప్పటి కప్పుడు చేరవేస్తున్నారని తెలుస్తోంది. అయాచోట్ల బరులను లోపాయకారిగా సిద్ధం చేస్తున్నారు. రాజకీయ నేతల అండదండలతో నియోజకవర్గం వ్యాప్తంగా మండలాల్లోని పలు గ్రామాల్లో కోడిపందేలు ఆడించేందుకు స్థానిక నాయకులు వేగంగా తమ ప్రయత్నాలు ప్రారంభించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకట్ట వేస్తుందో చూడాలి.

# సాగు పెరిగే.. ధర తగ్గే..!

**ఆయిల్‌పామ్ రైతుల గగ్గోలు**

**ఈ ఏడాది 20 వేల ఎకరాల్లో పెరిగిన సాగు**

**క్వింటాల్‌కు రూ.23 వేల నుంచి రూ.12,400కు ధర పతనం**

**కనీసం రూ.18 వేలు ధర ఉండాలని డిమాండ్**




ఏలూరు: అయిల్‌పామ్ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పంటకు ధర బాగుందని, రైతులు కొత్తగా తోటలు వేస్తుండగా, ఈ ఏడాది ధరమాత్రం భారీగా పడిపోయింది. దీంతో అయిల్‌పామ్ రైతులకు ఏం చేయాలో తెలీని పరిస్థితి నెలకొంది. ఎన్నో ఆశలతో అయిల్‌పామ్ తోటలు వేస్తున్న రైతులు లోలోన తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఏలూరు జిల్లాలో దాదాపు లక్షా పదివేల ఎకరాల్లో రైతులుఅయిల్‌పామ్ సాగుచేస్తున్నారు. పామాయిల్ సాగులో రాష్ట్రంలో ఏలూరు జిల్లా ప్రథమస్థానంలో ఉంది. రెండేళ్ల క్రితం అయిల్‌పామ్ పంటకు సరైన ధర లేకపోవడంతో రైతులు తోటలను తొలగిస్తూ మొక్కజొన్న సాగువైపు మళ్లారు. కామవరపుకోట, ద్వారకాతి రుమల వంటి అనేక మండలాల్లో రైతులు తోటలు తొలగించారు. గతేడాది అకస్మికంగా టన్ను పామాయిల్ ధర రూ.23 వేలు పలికింది. దీంతో రైతుల్లో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి. పామాయిల్ సాగుపై రైతుల్లో కొత్త ఆశలుచిగురించాయి. పంటకు మంచి ధర పలకడంతో అంతకు ముందు ఎకరాకు రూ.50 వేలు, రూ.60వేలు ఉండే కౌలుకాస్తా రూ.లక్ష దాటేసింది. అంతేకాకుండా కొత్తగా తోటలు వేయడం సైతం రైతులు ప్రారంభించారు. దీంతో 2023లో కొత్తగా 20,215 ఎకరాల్లో పామాయిల్ సాగు పెరిగింది. పామాయిల్ రైతులు ఎన్నో ఆశలతో ముందుకు వెళుతుండగా ఈ ఏడాది అనూహ్యంగా పామాయిల్ ధర భారీగా పడిపోయింది. టన్ను ధర రూ.12,300 వరకూ మాత్రమే పలికింది. ఒక్కసారిగా టన్నుకు రూ.పదివేలకుపైగా ధర పడిపోవడంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. పామాయిల్ ధర పతనంతో ఈ ఏడాది రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. ముఖ్యంగా కౌలురైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

పెట్టుబడులు కూడా రాని పరిస్థితి: ఆయిల్‌పామ్ సాగులో ఎకరాకు ఎరువులు, కోత ఖర్చులు అన్నీ కలిపి రూ.80వేల వరకూ పెట్టుబడి అవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ఎకరాకు పది టన్నులకుపైగా దిగుబడి రావాల్సి ఉండగా ఈ ఏడాది తెల్లదోమసోకి దిగుబడిపై తీవ్ర ప్రభావం పడింది. ఎకరాకు ఏడేనిమిది టన్నుల దిగుబడి రావడమే గగనంగా మారింది. ఎకరం పామాయిల్ తోటకు పెట్టుబడి, కౌలు కలిపితే రూ.1.60 లక్షలు వరకూ అవుతోంది. టన్నుకు రూ.12,300 ధర చొప్పున లెక్కిస్తే ఏడు టన్నులకు రూ.86 వేలు మాత్రమే ఆదాయం వస్తోంది. దీంతో కౌలురైతులు ఎకరాకు రూ.70 వేల వరకూ నష్టపోయారు. పామాయిల్ సాగుచేసే రైతులు తక్కువగా లెక్కించినా ఐదెకరాల వరకూ సాగుచేస్తారు. దీంతో ఒక్కో రైతు తక్కువగా లెక్కించినా రూ.3.50 లక్షల వరకూ నష్టపోయిన పరిస్థితి నెలకొంది. దీంతో కౌలురైతులు అప్పులుపాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పామాయిల్ రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రనిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయంటూ రైతులు గగ్గోలు పెడుతున్నారు. టన్నుకు కనీసం రూ.18 వేలు ధర ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పామాయిల్ రైతులు కోరుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. అంతేకాకుండా కొత్త పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తామంటూ ప్రభుత్వం ఇచ్చిన హామీని సైతం నెరవేర్చలేదు. పామాయిల్ సాగు పెంపుచేసినట్లు ప్రభుత్వం గొప్పగా చెబుతోంది. అదేసమయంలో ధర పతనంపై కూడా మాట్లాడితే బాగుంటుందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మరువలేని 'నిరాడంబర ప్రధాని' లాల్ బహదూర్ శాస్త్రి

## -నేడు ఆయన వర్ధంతి



యదార్థవాది ప్రతినిధి : భారతదేశ రెండో ప్రధానమంత్రి, స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్రధారి లాల్ బహదూర్ శాస్త్రి. భారతదేశపు నిరాడంబర ప్రధానులలో ఒకరైన లాల్ బహదూర్ శాస్త్రి ఉత్తరప్రదేశ్‌లోని మొఘల్ సరాయ్ గ్రామంలో 1904 అక్టోబర్ 2న జన్మించారు. ఎంతో దేశభక్తిగల అయన 1921లో సహాయ నిరాకరణోద్యమంలో అడుగుపెట్టారు. స్వాతంత్ర్య పోరాటంలో మొత్తం 9 సంవత్సరాలపాటు జైలులోనే గడిపారు. స్వాతంత్ర్యం అనంతరం ఉత్రప్రదేశ్ రాష్ట్రమంత్రిగా పనిచేసి అ తరువాత 1951లో లోక్ సభ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. మహాత్మా గాంధీ ప్రభావంతో అతను మొదట మహాత్మా గాంధీకి, తరువాత జవహర్‌లాల్ నెహ్రూకు నమ్మకస్తుడైన అనుచరుడయ్యాడు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అతను భారతదేశ ప్రభుత్వంలో చేరి జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వంలో మొదట రైల్వే మంత్రిగా (1951?56), తరువాత హోంమంత్రిగానేకాక ఇతర బాధ్యతలను కూడా చేపట్టాడు. నెహ్రూ అనంతరం ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. అతను 1965 ఇండో-పాకిస్థాన్ యుద్ధం కాలంలో దేశాన్ని నడిపించాడు. అతని నినాదం "జై జవాన్ జై కిసాన్" యుద్ధ సమయంలో బాగా ప్రాచుర్యంలోనికి వచ్చి ప్రస్తుత కాలం వరకు ప్రజల హృదయాల్లో గుర్తుండిపోయింది. ఈ యుద్ధం 1966 జనవరి 10న తాష్కెంట్ ఒప్పందం ద్వారా యుద్ధం పూర్తి అయినది. ఒప్పందం జరిగిన తరువాత దినం తాష్కెంట్లో అతను గుండెపోటుతో మరణించినట్లు చెప్పబడింది. కానీ ఈ మరణానికి అనేక కారణాలు చెప్పబడినప్పటికీ అది సి.ఐ.ఎ ద్వారా జరిగిన ప్రణాళికాబద్ధమైన హత్యగా చెప్పబడింది. కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా పనిచేస్తూ రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేశారు. అ తరువాత రవాణా మంత్రిగా, హోంమంత్రిగా పనిచేశారు. 1964లో జవహర్ లాల్ నెహ్రూ అకస్మిక మరణం తర్వాత లాల్ బహదూర్ శాస్త్రిగారు ప్రధానమంత్రి అయ్యారు. దేశం అర్థిక సంక్షోభంలో ఉంటే గ్రీన్ రివల్యూషన్‌కు బాటలు వేశారు. భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య ఒప్పందం కోసం రష్యా చేరిన లాల్ బహదూర్ శాస్త్రి తాష్కెంట్ ఒప్పందంపైన 1966 జనవరి 10న సంతకాలు చేశారు. అ మర్నాడు 1966 జనవరి 11న గుండెపోటుతో తాష్కెంట్‌లోనే అయన మరణించారు. మరణానంతరం 1966లో భారత ప్రభుత్వం అయనకు 'భారతరత్న' ఇచ్చి గౌరవించింది.

# ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ముగ్గుల పోటీలు...



కమాన్ పూర్, యదార్థవాది ప్రతినిధి : కమాన్ పూర్ మండల కేంద్రంలో గల అపిల్ కిడ్స్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 12న శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు ముగ్గుల పోటీలో నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి తెలియజేశారు. ఈ పోటీలో కమాన్ పూర్ మండలం లో గల మహిళ లుఅందరూ కూడా పాల్గొనవచ్చును. ఈ పోటీలో గెలుపొందినటువంటి మహిళా మణులకు ప్రధమ మరియు ద్వితీయ తృతీయ బహుమతులను అందజేయడం జరుగుతుంది అదేవిధంగా చుక్కల ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును. అధిక సంఖ్యలో మహిళా మణులు పాల్గొని సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయవలసినదిగా కోరనైనది ఈ పోటీలను ఆపిల్ కిడ్స్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించబడును. ఎవరి రంగులు వారే తెచ్చుకోగలరు.

# అంజన్న సొమ్ముకే కన్నం

కరీంనగర్‌యదార్థవాది ప్రతినిధి : జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం ముత్యంపేట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం కొండగట్టు అంజనేయ స్వామి వారి అలయ హుండీ లెక్కింపు లో దొంగతనం కలకలం రేపింది స్వామి వారి ప్రసాద తయారీ కేంద్రంలో పనిచేసే ఉద్యోగి చేతివాటం ప్రదర్శించాడు లెక్కింపు చేసేందుకు వచ్చిన సదరుఉద్యోగి 10,000 దొంగిలిస్తూ ఉండగా అధికారులు గుర్తించారు అనంతరం సదరు ఉద్యోగిని పోలీసులకు అప్పగించారు దొంగతనం చేస్తూ పట్టుబడిన వ్యక్తి జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన కొలకాని రవి అని గుర్తించారు అయితే గతంలో కూడా హుండీ లెక్కింపు సందర్భంగా అలయానికి సంబంధం ఉన్న ఓ ప్రముఖ వ్యక్తి కూడా దొంగతనం చేసినట్లు గతంలో ఆరోపణలు రాగా ఈ విషయం ఎండోమెంట్ కమిషనర్ వరకు వెళ్ళింది తాజాగా జరిగిన ఈ సంఘటన అలయ వర్గాల్లో చర్చనీ అంశంగా మారింది హుండీ లెక్కింపు సందర్భంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు




# చంద్రబాబుకు హైకోర్టులో భారీ ఊరట

**రీజినల్ రింగ్ రోడ్డు, మద్యం, ఉచిత ఇసుక కేసుల్లో**

**ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు**

**మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఏఎస్ శ్రీనరేష్‌కు బెయిల్**



అమరావతి, యదార్థవాది ప్రతినిధి : తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. బుధవారం నాడు హైకోర్టులో చంద్రబాబుపై ఉన్న మూడు కేసులపై విచారణ జరిగింది. ఈ విచారణలో హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఒకేసారి మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రీజినల్ రింగ్ రోడ్డు, మద్యం, ఉచిత ఇసుక కేసులల్లో ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అలాగే మద్యం కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీనరేష్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబు తరపున సీనియర్ కౌన్సిల్స్ సిద్ధార్థ లూథ్ర.. దమ్మాలపాటి శ్రీనివాస్, పోసాని వెంకటేశ్వర్లు హైకోర్టులో వాదనలు వినిపించారు. ఐఆర్ఆర్, మద్యం, ఇసుక కేసుల్లో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపి ఈ మేరకు నిర్ణయం ప్రకటించారు.ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసిన తర్వాత.. మరికొన్ని కేసులు తెరపైకి వచ్చాయి.. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, మద్యం కేసు, ఇసుక కేసు.. ఇలా పలు కేసుల్లో సీఐడీ వరుసగా కేసులు నమోదు చేసింది.ఈ మూడు కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మొదట మధ్యంతర బెయిల్ పొందిన చంద్రబాబుకు అ తర్వాత రెగ్యులర్ బెయిల్ కూడా మంజూరు చేసింది. ఇక, ఐఆర్ఆర్, మద్యం కేసు, ఇసుక కేసుల్లో చంద్రబాబుపై సీఐడీ కేసులు నమోదు చేయగా.. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును అశ్రయించారు.. ఈ కేసుల్లో విచారణ పూర్తి చేసి తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై గతంలో హైకోర్టు విచారణ జరిపి తిరస్కరించింది. కేసు విచారణ కీలక దశలో ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని చెప్పింది. దీనిపై సుప్రీంకోర్టులో చంద్రబాబు పిటిషన్ దాఖలు చేశారు. అయితే క్వాష్ పిటిషన్ పై తీర్పు ఇవవాల్సి ఉన్నందున విచారణ జరగడం లేదు. కానీ అ కేసులో అరెస్టులు చేయవద్దని స్పష్టం చేసింది. సీఐడీ తనపై నమోదు చేసిన కేసులు పూర్తిగా కుట్ర పూరితమని ..ఒక్క సాక్ష్యం లేకండా.. తప్పుడు ఆరోపణతో కేసులు నమోదు చేశారని చంద్రబాబు ఆరోపిస్తున్నారు. తనపై కేసులు నమోదు చేయాలంటే ముందుగా గవర్నర్ అనుమతి తీసుకోవాలని తనకు సెక్షన్ 17ఏ వర్తిస్తుందని.. చంద్రబాబు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. సుదీర్ఘ వాదనలు జరిగిన తర్వాత క్వాష్ పిటిషన్ పై తీర్పును సుప్రీం కోర్టు రిజర్వ్ చేసింది. చంద్రబాబు తరఫున సీనియర్ అడ్వకేట్ హరీశ్ సాల్వే, ఏపీ సర్కార్ తరఫున సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. అక్టోబర్ 18వ తేదీన ఈ క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వ్ చేశారు. ఇంత కాలం తీర్పు వెల్లడించలేదు. ఎప్పుడు వెల్లడిస్తారో స్పష్టత లేదు.ఈ లోపు చంద్రబాబుకు హైకోర్టులో ఊరట లభించింది.

కుటుంబానికి ఉన్న ఆర్థిక పరమైన ఇబ్బందులు తొలిగించుకునేందుకు ఏదో ఒక పని చేయాలని హుస్నాబాద్‌కు చెందిన మాతంగి ఉమారాణి నిర్ణయించుకుంది. కానీ, పదిమందికి మేలు చేయాలనే ఆలోచనకు శ్రీకారం చుట్టింది. ప్రజలకు ఉపయోగపడే విధంగా పర్యావరణానికి మేలు చేసే పనులు చేయాలని భావించి రెండేండ్లలో అనుకున్న పని చేసింది.

ప్లాస్టిక్ కవర్లతో జరిగే అనర్థాలు..: మార్కెట్‌లో మనం ఉపయోగించే ప్లాస్టిక్ కవర్ల వల్ల జరిగే అనర్థాలు గుర్తించకపోవడంతో పర్యావరణానికి తీవ్రమైన విఘాతం కలుగుతున్నది. ప్లాస్టిక్ కవర్లు బయట పారేస్తే అవి భూమిలో కలిసిపోయేందుకు సంవత్సరాలు పడుతుండడంతో దానివల్ల ఏర్పడుతున్న సమస్యలను గుర్తించింది. భూగర్భ జలాలు ఇంకిపోకుండా ప్లాస్టిక్ కవర్లు అడ్డుగా ఉండడంతోపాటు మురుగు కాల్వల్లో చేరి పలురకాల వ్యాధులకు కారణమవుతున్న విషయాన్ని గమనించింది. ఎలాగైనా ప్లాస్టిక్‌ను నివారించాలనే పట్టుదలతో ముందుకు సాగింది.

రూ. 1400తో వ్యాపారం ప్రారంభం: వరంగల్‌కు వెళ్లి జ్యూట్ వస్తువుల తయారీపై ఉమారాణి శిక్షణ తీసుకుంది. టైలరింగ్‌లో అనుభవం ఉండడంతో రూ. 1400 పెట్టుబడితో జ్యూట్ వస్తువులు

## మాతంగి ఉమారాణి

విక్రయించే వ్యాపారాన్ని హుస్నాబాద్‌లో ప్రారంభించింది. జ్యూట్‌తో ముందుగా మనీ పర్సులను తయారు చేసింది. ఈ విషయాన్ని తనకు తెలిసిన మహిళలకు చెప్పి కొనుగోలు చేయాలని, ఇవి పర్యావరణానికి మేలు చేస్తాయని వివరించినా మొదట్లో పెద్దగా స్పందన కనిపించలేదు. అయినా తయారీ చేయడం మాత్రం అమె ఆపలేదు. ప్రజలకు పర్యావరణ స్పృహ పెరగడం, ప్రభుత్వం సైతం ప్లాసిక్ట్ కవర్ల వినియోగాన్ని నిషేధించడంతో జ్యూట్ వస్తువుల వినియోగం పెరిగింది.

26 రకాల జ్యూట్ బ్యాగుల తయారీ: 26 రకాల జ్యూట్ బ్యాగులు, వస్తువులు తయారు చేస్తూ విక్రయిస్తున్నది. ప్రతి ఒక్కరూ నిత్యం ఉపయోగించే మనీపర్సు, వాటర్ బాటిల్, టిఫిన్ బాక్స్, పూజా సామగ్రి, ఫ్రిజ్ కవర్లు, హ్యాండ్స్ బ్యాగ్స్, కూరగాయల బ్యాగ్స్, శారీస్, మొబైల్ పౌచ్ తదితర వస్తువులను వినియోగించుకునే విధంగా జ్యూట్ వస్తువులను తయారు చేస్తున్నది. రూ. 80 నుంచి రూ. 500 వరకు దొరికే వస్తువులను అమె తయారు చేస్తూ, విక్రయిస్తూ పర్యావరణానికి తనవంతు కృషి చేస్తున్నది.

వచ్చి ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా వరి నాట్ల పనుల్లో తలమునకలయ్యారు. పెద్దపల్లి, ఓదెల, కాల్వశ్రీరాంపూర్, ముత్తారం, ఎలిగేడు మండలాలకు 300 మంది తరలివచ్చి, బృందాలుగా ఏర్పడి నాట్లు వేస్తున్నారు. రైతుల వద్ద ఎకరానికి

ఇలా అవిష్కరించారు. తమ రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాలు తక్కువేనని, రోజంతా కష్టపడినా పెద్దగా ప్రయోజనం ఉండదని చెబుతున్నారు. ఇక్కడ మాత్రం తమకు రోజుకు 600 నుంచి 800 దాకా కూలి వస్తున్నదని మురిసిపోతున్నారు.

# సంక్రాంతికి ఊరెళుతున్నారా జాగ్రత్త

### ముందస్తు హెచ్చరికలు చేసిన పోలీసులు




**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి :** తెలుగు వారి పెద్ద పండుగలలో మకర సంక్రాంతి ఒకటి కావడంతో అంతా ఊరెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు. అయితే పండుగ సమయంలో చోరీలు జరిగే అవకాశం ఎక్కువ ఉంటుందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసులు నగర వాసులను హెచ్చరిస్తున్నారు. సంక్రాంతి పండుగకు సొంతూరుకు వెళ్లేవారు, ఇక్కడ వారి ఇళ్లల్లో చోరీ జరగకుండా ఉండకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవలని సూచించారు. సంక్రాతి పండుగ సెలవులలో దొంగతనాల నివారణకై సొంతూరుకు వెళ్తున్న వారికి హైదరాబాద్ పోలీసులు కొన్ని కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా లగేజీ ప్యాక్ చేసేశాం, మేం ఊరికి బయలుదేరుతున్నాం అంటూ సోషల్ మీడియాలో పోస్టులు చేయడం లాంటి పిచ్చి పనులు అస్సలు చేయవద్దని పోలీసులు అలర్ట్ చేశారు. ఊరు వెళ్లాల్సి వస్తే మీ ఇంట్లో ఉన్న విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, నగదును బ్యాంక్ లాకర్లలో భద్రపరుచు కోవాలి. అది కుదరకపోతే మీ ఇంట్లోనే సీక్రెస్ ప్లేస్‌లో వాటిని దాచిపెట్టండి. పండుగ సెలవులలో బయటకు వెళుతున్నప్పుడు మీ ఇంట్లో సెక్యూరిటీ అలారం అమర్చడం, మోషన్ సెన్సర్ ను ఏర్పాటు చేసుకోవడం మంచిది. వీలైతే మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ గల తాళము అమర్చుకోవడం బెటర్. తాళము వేసిఊరికి వెళ్లాల్సి వస్తే.. మీరు నివాసం ఉండే చోట స్థానిక పోలీసు స్టేషన్లో మీ సమాచారము ఇవ్వండి మీ కాలనీలో ఎవరైనా అనుమా నాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచా రం ఇవ్వాలి. లేదా100కు కాల్ చేసివివరాలు చెప్పాలి. మీ వాహనా లను మీ ఇంటి అవరణ లోనే పార్కు చేసుకొండి. మీ ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేయండి, మరియు మీకు వీలైతే చక్రాలకు చైన్స్ తో కూడా లాక్ వెయ్యడం మంచిది. మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. నమ్మ కస్తులైన వాచ్ మెన్ లను మాత్రమే సెక్యూరిటీ గార్డులుగా నియమించు కోవాలి. మెయిన్ డోర్‌కి తాళం కప్ప వేసినప్పటికీ.. అవి కనిపించకుం డా కర్టన్స్ తో కవర్ చేయాలి. బయటకు వెళ్ళేటప్పుడు ఇంటి లోపల, బయట సైతం కనీసం కొన్ని లైట్లు వేయాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, పాలప్యాకెట్లు ఉండకుండా చూడాలి. అవి గమనిస్తే ఇంట్లో ఎవరూ లేరని దొంగతనాలు చేస్తారని గుర్తుంచుకోండి. నమ్మకమైన ఇరుగు పొరుగు వారికి మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండాలని చెప్పడం బెటర్. మీ ఇంటికి వచ్చే, వెళ్లే దారులు, ఇంటిలోపల సీసీ కెమెరాలు అమర్చు కొని కనపడకుండా ఇంట్లో రహస్య ప్రదేశంలో పెట్టుకోండి. బంగారు అభరణాలు వేసుకొని ఫంక్షన్ లకు, గుడికి వెళ్ళేటప్పుడు తగిన జాగ్రతలు తీసుకోండి. మీరు బయటికి వెళ్ళే విషయాన్ని సోషల్ మిడియాలో షేర్ చేయకపోతే మంచిది. అల్మరా, కప్ బోర్డ్స్ కు సంభందించిన తాళాలు కామన్ ఏరియా అయిన చెప్పుల స్టాండ్, పరుపులు, వంటింటి కప్ బోర్డ్స్ లాంటి చోట కాకుండా.. మీ ఇంట్లోనే సీక్రెట్ ప్లేస్‌లో పెట్టుకోవడం మంచిదని సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్తున్న వారికి పోలీసులు ఈ జాగ్రత్తలు సూచించారు.

# జహీరాబాద్ బరిలో ఆలెనరేంద్ర కుమారుడు

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి :** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, జహీరా బాద్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీటు ఆశిస్తూ పలువురు నాయకులూ తమ ప్రయత్నాలు ముమ్మరం చేసారు. జిలాలో ని మెదక్ లోక్ సభ స్థానం నుండి రికార్డు స్థాయిలో ఏడూ సార్లు ఎంపీగా గెలిచిన, మొగలిగుండ్ల బాగా రెడ్డి కుమారుడు జైపాల్ రెడ్డి, మెదక్ ఎంపీగా గెలిసిన మరొక నేత అలె నరేంద్ర కుమారుడు అలె భాస్కర్, 2019 ఎన్నికల్లో బీజేపీకి టికెట్ పైన పోటీచేసి ఓడిపోయిన బాణాల లక్ష్మా రెడ్డి, బీజేపీ పార్టీ నుండి బోధన్ ఎమ్మెల్యే సీటు కోసం విఫలయత్నం చేసిన పారిశ్రామికవేత్త మేడపాటి ప్రకాష్ రెడ్డి సీటు కోసం పోటీపడుతున్నవారిలో ఉన్నారు. జహీరాబాద్ లోక్ సభ స్థానం పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. అందులో జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాలు ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉండగ, మిగతా నాలుగు నియోజకవర్గాలు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాలు ఉన్నాయి. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బాన్సువాడ, జహీరాబాద్ బీఆర్ఎస్ పార్టీ గెలుచుకోగా? కామారెడ్డి స్థానాన్ని బీజేపీ పార్టీ, మిగతా నాలుగు నియోజకవర్గాలను కాంగ్రెస్ పార్టీ గెలిసింది. కామారెడ్డి నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు, ప్రస్తుత ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిలను ఇద్దరినీ ఓడించి బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణ రెడ్డి గెలవడంతో? కాషాయ పార్టీ లోక్ సభ ఎన్నికల్లో కూడా మంచి జోష్ లో కనిపిస్తుంది. జహీరాబాద్ లోక్ సభ స్థానం.. కర్ణాటక, మహారాష్ట్ర కు బోర్డర్ లో ఉండటం కూడా కొంతమేరకు బీజేపీకి కలిసి వస్తుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.గత 2019లోక్ సభ ఎన్నికల్లో, బీఆర్ఎస్ అభ్యర్థి బిబి పాటిల్ కేవలం 6 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవటంతో, బీజేపీ పార్టీ నాయకత్వం కూడా ఈ నియోజకవర్గాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని ప్రయత్నం చేస్తుంది. పార్టీ జాతీయ కార్యదర్శి ఈ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులతో పలుమార్లు మీటింగ్లు ఏర్పాటు చేసి, వారికీ దిశానిర్ధేశం చేశారు. చివరిసారి ఎన్నికల్లో పోటీచేసిన, బాణాల లక్ష్మా రెడ్డి 1 లక్ష 38 వేల ఓట్లు తెచుకోగా? జహీరాబాద్ లో పార్టీ డిపాజిట్ కోల్పోయింది. అందుకే స్థానికంగా, బలంగా ఉన్న తనకే టికెట్ ఇవ్వాలని బీజేపీ బాగా రెడ్డి కుమారుడు జైపాల్ రెడ్డి కోరుతున్నాడు. బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న తనకు తనకు తండ్రి నరేంద్ర ఇమేజ్, బిసిల ఓటు బ్యాంక్ కలిసొస్తుందని అలె భాస్కర్ భావిస్తున్నారు. పార్టీ నాయకత్వం మాత్రం, ఇప్పటికిప్పుడే ఎవ్వరికి హామీ ఇవ్వకుండా అందరు పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేసి ఎవరికీ టికెట్ ఇచ్చిన గెలిపించుకోవాలని పిలుపునిస్తోంది.

# త్వరలో మరో రెండు గ్యారంటీలు


**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి :** తెలంగాణ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రకటించింది కాంగ్రెస్. ఈమేరకు మేనిఫెస్టోలో మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసాను గ్యారెంటీలుగా ప్రకటించింది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై వ్యతిరేకతతో ఉన్న ప్రజలు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు ఆకర్షితులయ్యారు. నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. దీంతో ముందుగా ప్రకటించినట్లు ఆరు గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్ దృష్టిపెట్టారు. ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజులకే రెండు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణానికి అనుమతించారు. ఈ రెండు పథకాలు అమలవుతున్నాయి.ఈ క్రమంలో డిసెంబర్ 28 నుంచి ఐదు గ్యారంటీల లబ్ధిదారుల కోసం వారం రోజులపాటు దరఖాస్తులు స్వీకరించింది ప్రభుత్వం. ఇందుకు ప్రజాపాలన పేరుతో సభలు నిర్వహించింది. జనవరి 6వ తేదీ వరకు నిర్వహించిన సభల్లో 1.25 కోట్ల దరఖాస్తులు వచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో కోటి దరఖాస్తులు ఐదు గ్యారంటీలకు సంబంధించినవి కాగా, 25 లక్షల దరఖాస్తులు రేషన్ కార్డులు, ఇతర అంశాలకు సంబంధించినవని ప్రభుత్వం తెలిపింది.దరఖాస్తుల స్వీకరణ పూర్తయింది. ఈ దరఖాస్తులను ఇప్పుడు ఆన్‌లైన్ చేసే ప్రక్రియ నడుస్తుంది. ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే ఆరు గ్యారంటీల్లో మరో రెండు అమలు చేయాలని భావిస్తోంది. ఇందులో రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేలా కసరత్తు చేస్తున్నారు. ఈమేరకు క్యాబినెట్‌లో చర్చించి ఆమోదించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తెల్ల రేషన్‌కార్డు ఉన్న అందరికీ సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్ల విద్యుత్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# తగ్గిన చికెన్ ధరలు



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి :** మార్కెట్‌లో ధరలు మండిపోతున్నాయి.. బియ్యం నుంచి పప్పుల వరకు.. కూరగాయల నుంచి నాన్ వెజ్ వరకు.. అన్ని ధరలు విపరీతంగా పెరిగాయి.. ఇటీవల చికెన్ రేటుకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. కిలో రూ.250 వరకు చేరింది. కార్తీకమాసం ముగిసిన తర్వాత చికెన్ రేటు గణనీయంగా పెరుగుతూ వచ్చింది.. రూ.150 రూపాయల ఉన్న కిలో చికెన్ ధర ఒక్కసారిగా 250కి చేరింది.. న్యూఇయర్ వేళ కూడా రేట్లు భారీగా పెరిగాయి. అ తర్వాత చికెన్ ధరలు స్వల్పంగా తగ్గుతూ వచ్చాయి. డిమాండ్ పెరగడం, ఉత్పత్తి తగ్గడం లాంటి పరిణామాలతో రేట్లు పెరిగాయి.. అంతేకాకుండా కోడిగుడ్ల రేట్లు కూడా భారీగా పెరిగాయి. ఒక్కో గుడ్డు బహిరంగ మార్కెట్ లో ఏడు రూపాయల నుంచి 8 రూపాయలుగా ఉంది. దీంతో మాంసం కొనలేక, గుడ్లు తినలేక మాంసం ప్రియులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఈ తరుణంలో మాంసం ప్రియులకు అదిరిపోయే శుభవార్త.. ఎందుకంటే పెరిగిన చికెన్ ధరలు మళ్లీ భారీగా తగ్గాయి. మొన్నటి వరకు భారీగా పెరిగిన చికెన్ ధరలు తగ్గాయి. ఇటీవల రూ. 250 పలికిన చికెన్ ఇప్పుడు.. రూ.150 కి పడిపోయింది. ప్రస్తుతం మార్కెట్ లో కిలో స్కిన్ లెస్ చికెన్ రూ. 150 ? 160 విక్రయిస్తున్నారు. విత్ స్కిన్ రూ.120-130 వరకు ఉంది. అయితే, డిమాండ్ కంటే సప్లయ్ ఎక్కువగా ఉండటంతో ధర తగ్గినట్లు షాపుల యజమానులు పేర్కొంటున్నారు. తగ్గిన చికెన్ ధరలు సంక్రాంతి వరకు ఇలానే కొనసాగితే పండగ సీజన్‌లో భారీ విక్రయాలు జరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. అయితే, కోడి ధరలు మాత్రం అలానే కొనసాగుతున్నాయి. ఒక్కో గుడ్డు మార్కెట్ లో 6 నుంచి 7రూపాయలు పలుకుతోంది. ఇదిలాఉంటే.. కూరగాయలు ధరలు మాత్రం షాకిస్తున్నాయి. ఇటీవల భారీగా పెరిగిన కూరగాయల ధరలు.. అలానే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం కేజీ టమాట రూ.30 గా ఉంది.. అన్ని రకాల కూరగాయల ధరలు.. 40పైగానే పలుకుతున్నాయి.

# ఇక తగ్గనున్న పుస్తకాల బరువు




**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి :** ఇకపై పాఠశాలలకు వెళ్లడం విద్యార్థులకు భారం కాదు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల బ్యాగుల మోత కనీసం 25 శాతం మేర తేలికకానుంది. ఎదుగుతున్న పిల్లలు బరువైన స్కూల్ బ్యాగులను భుజాలపై మోయలేక ఇబ్బంది పడుతున్నారని వస్తున్న ఆందోళనలపై పాఠశాల విద్యాశాఖ స్పందించింది. బ్యాగుల భారాన్ని తగ్గించేందుకు పాఠ్యపుస్తకాలలోని కాగితపు మందాన్ని తగ్గించాలని విద్యాశాఖ నిర్ణయించింది. పాఠ్యపుస్తకాల పేపర్ మందం చదరపు మీటరుకు 90 గ్రాముల (ఊట) నుంచి 70 ఉటూకి తగ్గించాలని నిర్ణయించింది. ఫలితంగా పుస్తకాల బరువు 25 నుంచి 30 శాతానికి తగ్గి స్కూల్ బ్యాగ్‌ల బరువు తేలికవుతాయి.ప్రస్తుతం 4.5 కిలోల బరువున్న పదవ తరగతి పాఠ్యపుస్తకాలు పేపర్ మందం తగ్గిన తర్వాత ఒక కిలో మేర తగ్గుతాయని ప్రాథమిక అంచన. పిల్లలపై భారాన్ని తగ్గించడమే కాకుండా, ప్రస్తుతం ముడి పేపర్ సేకరణ 11,000 టన్నుల నుంచి 8,000 టన్నులకు తగ్గనుంది. దీంతో కాగితం కొనుగోళ్లపై విద్యాశాఖ పెద్ద మొత్తంలో ఆదా చేసేందుకు అవకాశం కలిగింది. దీని వల్ల విద్యాశాఖకు రూ. 30 నుంచి రూ. 40 కోట్లు ఆదా అవ్వనుంది. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను అందించడానికి విద్యాశాఖ రూ.150 కోట్లు ఖర్చు చేసింది. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని 24.66 లక్షల మంది విద్యార్థులకు ఉచిత కాంపోనెంట్ కింద 2 కోట్ల పాఠ్యపుస్తకాలు అందించనున్నారు. స్కూల్ బ్యాగ్ లోడ్, ఖర్చు తగ్గించేందుకు ఈ ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వ ఎదుట ఉంచినట్లు ఓ అధికారి తెలిపారు. ప్రభుత్వం అనుమతి తెలిపితే విద్యార్థుల పాఠ్యపుస్తకాల బరువు తగ్గుతుందని, పర్యావరణానికి ఇది మేలు చేస్తుందని అన్నారు. టన్నుల కొద్దీ ముడి కాగితపు పదార్థాల వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణంపై ఇది ప్రతికూల ప్రభావాన్ని కూడా చూపుతుందని అన్నారు.

# భక్తుల చేతులపై శ్రీరాముడి పచ్చబొట్లు..

### ఉచితంగా వేస్తున్న టాటూ ఆర్టిస్ట్

నాగ్‌పూర్: అయోధ్య రామ మందిరంలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠకు మూహూర్తం దగ్గరపడుతున్నది. ఈ నెల 22న అంగరంగ వైభవంగా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరుగనున్నది. ఈ నేపథ్యంలో శ్రీరాముడిపై భక్తితోనో, ప్రచారం కోసమో ఎవరికి తోచిన ప్రయత్నాలు, ప్రయోగాలు వారు చేస్తున్నారు.


గుజరాత్‌కు చెందిన జైలంగానియా వెండి ఉంగరంపై అయోధ్య నమూనాను డిజైన్ చేయగా.. ఇప్పుడు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన హృతిక్ రాజేంద్ర దారొడే (22) అనే కళాకారుడు 1,001 మందికి ఉచితంగా పచ్చబొట్లు (టాటూలు) వేయాలని సంకల్పించుకున్నాడు.రాముడి వివిధ రూపాలను భక్తుల చేతులు,



ఛాతీ, భుజాలపై అందంగా డిజైన్ చేస్తున్నాడు. ఒక్కో టాటూకు హృతిక్ దారొడేకు రూ.350 ఖర్చవుతుంది. వెయ్యిమందికి కలిపి సుమారు రూ.3.5 లక్షల భారం పడనుంది.




కింగ్ నాగార్జున నటిస్తున్న తాజా చిత్రం 'నా సామిరంగ' ఈ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వస్తున్న విషయం తెలిసిందే. ఎలాగైనా సంక్రాంతి సీజన్ లో తన సినిమా ఉండాలని పట్టుబట్టి మరి 'నా సామిరంగా' షూటింగ్ ని పరుగులు పెట్టించాడు ఈ సీనియర్ హీరో. నాగ్ కి సంక్రాంతి సీజన్ బాగా కలిసి వచ్చింది. అందుకే ఈసారి 'నా సామిరంగా' అంటూ థియేటర్స్ లో సందడి చేయబోతున్నాడు. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్న ఈ సినిమాలో అల్లరి నరేష్, రాజ్ తరుణ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి రిలీజ్ అయిన టీజర్ సాంగ్స్ కి మంచి రెస్పాన్స్ రాగా ఈరోజు ట్రైలర్ రిలీజ్ చేశారు. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ టైటిల్ కు తగ్గట్టే మాస్ కమర్షియల్ హంగులతో ఆద్యంతం ఆకట్టుకునేలా ఉంది. ట్రైలర్ లో నాగార్జున మరోసారి తన మాస్ యాంగిల్ ను చూపించారు. కామెడీ ఎలిమెంట్స్, యాక్షన్ ఎలిమెంట్స్ తో ఉన్న ట్రైలర్ లో యాక్షన్ సీన్స్, నాగార్జున మాస్ డైలాగ్స్ అకట్టుకున్నాయి. స్నేహం, ప్రేమ, రివెంజ్ డ్రామాతో ఈ సినిమా కథ సాగనున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక ట్రైలర్లో నాగార్జున తర్వాత అల్లరి నరేష్ పాత్ర బాగా హైలైట్ అయింది. ట్రైలర్ లో ఆయన కూడా కొన్ని యాక్షన్ షాట్స్ లో కనిపించాడు. ఆ తర్వాత హీరోయిన్ ఆశిక రంగనాథ్, నాగార్జున మధ్య వచ్చే రొమాంటిక్ సీన్స్ చాలా బాగున్నాయి. విలేజ్ నేటివిటికి సంబంధించిన విజువల్స్ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ట్రైలర్ లో నా సామిరంగ అంటూ వచ్చే బ్యాగ్రౌండ్ స్కోర్ నెక్స్ట్ లెవెల్ లో ఉంది. గత సినిమాలతో పోలిస్తే నాగార్జున లుక్ ఈ సినిమాలో చాలా డిఫరెంట్ గా ఉంది. మొత్తంగా నా సామిరంగ గురించి చెప్పాలంటే ఈ పండక్కి ఆడియన్స్ అంతా హ్యాపీగా థియేటర్స్ లో ఎంజాయ్ చేసే స్టఫ్ అంతా ఈ సినిమాలో ఉందని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. కాగా ఈ మూవీ మలయాళ సూపర్ హిట్ మూవీ 'పోరింజు మరియం జోస్'కి రీమేక్ గా తెరకెక్కింది. ఈ రీమేక్ లో రాజ్ తరుణ్ పాత్రని కొత్తగా జత చేశారు. తెలుగు నేటివిటికి తగ్గట్టుగా కొన్ని మార్పులు చేర్పులు చేసినట్లు ట్రైలర్ లోనే స్పష్టంగా కనిపిస్తోంది. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై చిట్టూరి శ్రీనివాస్ నిర్మిస్తున్న ఏ సినిమాకి ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు జనవరి 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




## రోజే కల్కి మూవీ

రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ అండ్ ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్ 'కల్కి 2989 ఏడీ' విడుదల తేదీ ఖరారు చేశారని తెలిసింది. మెగాస్టార్ చిరంజీవి క్లాసిక్ ఫిల్మ్ రిలీజ్ రోజే ఆ సినిమా థియేటర్లలోకి రానుందని సమాచారం. మే 9, 2024లో 'కల్కి' సినిమాను విడుదల చేయడానికి నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ సన్నాహాలు చేస్తోందని ఫిల్మ్ నగర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఆ రోజే ఎందుకు? స్పెషాలిటీ ఏమిటి? అంటే... చిరంజీవి, శ్రీదేవి జంటగా వైజయంతి మూవీస్ ప్రొడ్యూస్ చేసిన 'జగదేక వీరుడు అతిలోక సుందరి' ఆ రోజే విడుదల అయ్యింది.

మే 9కి, 'కల్కి' సినిమాకు మరొక అనుబంధం ఏమిటంటే... దర్శకుడు నాగ్ అశ్విన్. ఆయన దర్శకత్వం వహించిన సావిత్రి బయోపిక్ 'మహానటి' విడుదలైనది కూడా ఆ రోజే. వైజయంతి మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై అశ్వినీదత్ కుమార్తెలు స్వప్న దత్, ప్రియాంక దత్ ఆ సినిమాను ప్రొడ్యూస్ చేశారు. దర్శక, నిర్మాతలకు బాగా కలిసి వచ్చిన రోజు కావడంతో మే 9న 'కల్కి'ని కూడా విడుదల చేయాలని డిసైడ్ అయ్యారని తెలిసింది. మహానటి' తర్వాత నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'కల్కి 2989 ఏడీ'. ఈ చిత్రాన్ని రూ. 400 కోట్ల నిర్మాణ వ్యయంతో తెరకెక్కిస్తున్నట్లు టాలీవుడ్ టాక్. తొలుత ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే... ప్రభాస్ 'సలార్' డిసెంబర్ 23న థియేటర్లలోకి వచ్చింది. ఆ సినిమా విడుదల తేదీ వెల్లడించిన సమయంలో సంక్రాంతికి విడుదల కాదని ప్రేక్షకులకు సైతం అర్థమైంది. వేసవిలో విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 'కల్కి' సినిమాలో ప్రభాస్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపిక పదుకోన్ కథానాయికగా నటిస్తున్నారు. ప్రభాస్, దీపిక జంటగా నటిస్తున్న తొలి చిత్రమిది. తెలుగులో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన 'లోఫర్'... హిందీలో 'ఎంఎస్ ధోని', 'బాఘీ 2', 'భారత్', 'ఏక్ విలన్ రిటర్న్స్' సినిమాలు చేసిన దిశా పటానీ కీలక పాత్ర చేస్తున్నారు. ఆమెది సెకండ్ హీరోయిన్ రోల్ అని టాక్. భారతీయ చిత్ర పరిశ్రమలో లెజెండరీ హీరోలు బిగ్ బి అమితాబ్ బచ్చన్, లోక నాయకుడు కమల్ హాసన్ సైతం 'కల్కి 2989 ఏడీ' సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హాసన్ విలన్ రోల్ చేస్తున్నారని సమాచారం. అయితే... ఆ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా వెల్లడించలేదు.

# మహేశ్‌తో సినిమా మాజాగా ఉంటుంది




సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ముచ్చటగా మూడోసారి తెరకెక్కిన చిత్రం 'గుంటూరు కారం' పై భారీగా అంచనాలున్నాయి. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ(చినబాబు) ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. భారీ అంచనాల నడుమ సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం గుంటూరులోని నంబూరు క్రాస్ రోడ్స్‌లో అభిమానుల కోలాహలం నడుమ ప్రీ రిలీజ్ వేడుకను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక నిమిత్తం గుంటూరు రావడానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి ఈ సినిమా పేరు 'గుంటూరు కారం'. రమణగాడు మీ వాడు, మనందరి వాడు. అందుకని మీ అందరి మధ్యలో ఈ ఫంక్షన్ చేయాలని అనుకున్నాం. చాలారోజుల షూటింగ్ తర్వాత విపరీతంగా అలిసిపోయి కూడా మీ అందరినీ కలవడం కోసం గుంటూరుకి వచ్చారు. రెండో కారణం.. సూపర్ స్టార్ కృష్ణ గారు తెలుగు సినిమాలో విడదీయలేని ఒక అంతర్భాగం. అలాంటి ఒక గొప్ప మహానటుడు, ఒక గొప్ప మనిషితో నేను సినిమా చేయలేదు కానీ, ఆయన నటించిన ఒక సినిమాకి పోసానిగారి దగ్గర అసిస్టెంట్ రైటర్‌గా పనిచేశాను. ఆయనతో డైరెక్ట్‌గా పరిచయం కలిగినటువంటి సందర్భం అదొక్కటి మాత్రమే. ఆ తర్వాత నేను 'అతడు, ఖలేజా' సినిమాలు తీసినప్పుడు ఆయనతో మాట్లాడటం, ఆయనతో గడిపిన ప్రతిక్షణం కూడా నాకు చాలా చాలా అపూర్వమైనది, అమూల్యమైనది. అంత గొప్ప మనిషికి పుట్టినటువంటి మహేష్‌గారు ఇంకెంత అదృష్టవంతుడు అని అప్పుడప్పుడు అనిపిస్తూ ఉంటుంది. ఒక్క సినిమాకి వందశాతం పని చేయాలంటే.. రెండొందల శాతం పనిచేసే హీరో ఎవరైనా ఉన్నారా అంటే అది మహేష్ గారు. ఇది చెప్పడంలో మాత్రం తెలుగు

### మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్

ఇండస్ట్రీలో ఎవ్వరూ కూడా వెనక్కి తిరిగి చూడరు. నేను 'అతడు' సినిమాకి పని చేసినప్పుడు ఎలా ఉన్నారో, 'ఖలేజా'కి పని చేసినప్పుడు ఎలా ఉన్నారో ఈరోజు కూడా ఆయన అలాగే ఉన్నారు. పాతిక సంవత్సరాలైంది అంటున్నారు కానీ, నాకు మాత్రం నిన్న మొన్న పరిచయమైన హీరోలాగే కనిపిస్తున్నారు.

చూడటానికి అంత యంగ్‌గా ఉన్నారు. మనసులోనూ అంతే యంగ్‌గా ఉన్నారు. పర్ఫామెన్స్‌లో కూడా అంతే నూతనంగా, అంతే యవ్వనంగానే ఉన్నారు. ఆయనకు మరిన్ని వసంతాలు ఉండాలని, కృష్ణగారి తరపున మీారందరూ ఆయన వెనక ఉండాలని, ఆయన్ని ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జనవరి 12న థియేటర్లలో కలుద్దాం. ఈ సంక్రాంతిని చాలా గొప్పగా జరుపుకుందాం. ఆనందంగా జరుపుకుందాం. రమణగాడితో కలిసి జరుపుకుందాం..' అని అన్నారు.



# 2025 బన్నీ ఫ్యాన్స్ నిరాశ తప్పదా..?




పుష్ప హీరో అల్లు అర్జున్ ఈ ఇయర్ పుష్ప 2 తో మరోసారి బాక్సాఫీస్ పై తన స్టామినా ప్రూవ్ చేసుకోవాలని చూస్తున్నాడు. పుష్ప రాజ్ తో తన నట విశ్వరూపంతో ఆడియన్స్‌ని ఊగిపోయేలా చేసిన అల్లు అర్జున్ పార్ట్ 2 తో మరో భారీ టార్గెట్ ని పెట్టుకున్నాడు. పుష్ప 2 ఈ ఇయర్ అగష్టులో రిలీజ్ ప్లాన్ చేసిన అల్లు అర్జున్ ఆ సినిమా తర్వాత నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్‌తో ఉన్నాడు. పుష్ప2 తర్వాత అల్లు అర్జున్ సందీ రెడ్డివంగతో ఒకప్రాజెక్ట్ ఫిక్స్ చేసుకున్నాడు. ఈ సినిమా 2025 లో మొదలయ్యే ఛాన్స్ ఉంది. ఇదే కాకుండా మరో బాలీవుడ్ సినిమాకు అల్లుఅర్జున్ సైన్ చేశాడనిటాక్. అయితేఆరెండు సినిమాలు 2025 ఫస్ట్ హాఫ్ లోనే మొదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సో ఇలా చూస్తె 2024 సెకండ్ హాఫ్ లో పుష్ప 2 తో వస్తున్న అల్లు అర్జున్ 2025 ని మిస్ చేస్తున్నాడని తెలుస్తుంది. పాన్ ఇండియా ఇమేజ్ వచ్చాక ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా చేస్తే ఆడియన్స్ యాక్సెప్ట్ చేయరు. అందుకే కథల విషయంలో కూడా అల్లు అర్జున్ ఫుల్ ఫోకస్ చేస్తున్నట్టు తెలుస్తుంది. పుష్ప 2 తర్వాత ఇమిడియట్ గా త్రివిక్రం తో సినిమా సెట్ చేసుకున్న అల్లు అర్జున్. ఆ సినిమా 2024 చివర మొదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అది 2025 లో రిలీజ్ చేసే అవకాశాలు చాలా తక్కువ అని తెలుస్తుంది. సో ఎలా చూసినా సరే 2025 బన్నీ ఫ్యాన్స్ కి నిరాశ తప్పేలా లేదు. త్రివిక్రం అల్లు అర్జున్ కాంబోలో ఇప్పటికే హ్యాట్రిక్ హిట్లు పడ్డాయి. రాబోయే సినిమా కూడా అదిరిపోయే కథతో వస్తున్నారని తెలుస్తుంది. పుష్ప 2 తర్వాత తన సినిమాల ప్లానింగ్ విషయంలో అల్లు అర్జున్ పర్ఫెక్ట్ ప్లానింగ్ తో ఉన్నట్టు తెలుస్తుంది. సినిమాలు అనుకున్న టైం కు పూర్తి చేయకపోయినా పర్లేదు కానీ అనుకున్న విధంగా అవుట్ పుట్ తీసుకురావడంలో కాంప్రమైజ్ అవ్వకూడదని అనుకుంటున్నాడు అల్లు అర్జున్. అందుకే తన డైరెక్టర్స్ కి అల్లు అర్జున్ ఫ్రీ హ్యాండ్ ఇచ్చినట్టు తెలుస్తుంది. పుష్ప 2 తర్వాత త్రివిక్రం, సందీప్ వంగ ఇలా వరుస క్రేజీ డైరెక్టర్స్ తో అల్లు అర్జున్ మెగా ప్లాన్ క్రేజీగా అనిపిస్తుంది. కచ్చితంగా ఈ సినిమాలన్నీ అల్లు ఆర్మీకి ఫుల్ ట్రీట్ అందిస్తాయని చెప్పొచ్చు.

# ఫిబ్రవరిలోనే భైరవకోన విడుదల

టాలీవుడ్ సందీప్ కిషన్ హీరోగా నటిస్తోన్న చిత్రం ఊరు పేరు భైరవకోన. వీఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నాడు. వర్ష బొల్లమ్మ ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 9న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అయితే ఇదే సమయంలో రజినీకాంత్ నటించిన లాల్ సలామ్, రవితేజ నటించిన ఈగల్ సినిమాలు విడుదలవుతున్నాయి. ఈ నేపథ్యంలో సందీప్ కిషన్ సినిమా విడుదల ఆలస్యమవుతుందంటూ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. అయితే ఈ వార్తలకు ఫుల్ స్టాప్ పెడుతూ ఊరు పేరు భైరవకోన అనుకున్న సమయానికే విడుదలవుతుందంటూ క్లారిటీ ఇచ్చేశాడు సందీప్ కిషన్. పోస్టర్‌ను షేర్ చేస్తూ ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేశాడు సందీప్ కిషన్. ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. విడుదలకు ముందే ఫస్ట్ సింగిల్ నిజమే నే చెబుతున్నా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ.. మ్యూజిక్ లవర్స్ మనసు దోచేస్తోంది. ఈ ఒక్క సాంగ్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. మరోవైపు రెండో సింగిల్ హమ్మ హమ్మ సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. టైగర్ తర్వాత సందీప్ కిషన్, వీఐ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సారి ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో వస్తున్న వీఐ ఆనంద్ ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తాడని ఎక్షయిటింగ్‌గా చూస్తున్నారు.

# లోకసభ ఎన్నికల కోసం కసరత్తు



నల్గొండ,యదార్థవాది ప్రతినిధి : రాజకీయ పార్టీలకు పార్లమెంటు ఎన్నికల ఫీవర్ పట్టుకుంది. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లో జరుగనున్న లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడంపై పార్టీలు నజర్ పెట్టాయి. నెల రోజుల కిందటే ముగిసిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, అనూహ్య ఓటింగ్ శాతాన్ని నమోదు చేసుకున్న బీజేపీ రెండూ తెలంగాణలోకి 17 పార్లమెంటు స్థానాలపై ఫోకస్ పెట్టినట్టు కనిపిస్తోంది. 2019 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ 3 చోట్ల, బీజేపీ 4 చోట్ల, 9 చోట్ల బీఆర్ఎస్, 1 స్థానంలో ఎంఐఎం విజయం సాధించాయి. కాగా, కేంద్రంలో మూడోసారి కూడా అధికారంపై కన్నేసిన బీజేపీ, పదేళ్ల కిందట అధికారం కోల్పోయిన కాంగ్రెస్ ఈ సారి అధికార పగ్గాలు చేపట్టేందుకు ఎత్తులు వేస్తున్నాయి. తెలంగాణలో ఇంకా శాసనసభ ఎన్నికల వేడి తగ్గక ముందే వస్తున్న లోక్ సభ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్, బీజేపీలు ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్రంలోని 17 పార్లమెంటు నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలు గెలుచుకోవడం ద్వారా తమ తమ పార్టీలు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అండగా ఉండాలన్న దీక్షతో ఉన్నాయి. దీనిలో భాగంగా అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గాలకు సమన్వయ కర్తలను నియమించాయి.పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్ చార్జ్ లను నియమించిన బీజేపీ, 8 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీకి బాధ్యతలు అప్పజెప్పింది. హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి గోషామహాల్ ఎమ్మెల్యే రాజసింగ్ కు ఇన్చార్జ్ బాధ్యతల అప్పజెప్పింది. గతంలో అ పార్టీ సికింద్రాబాద్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ స్థానాల్లో విజయం సాధించగా, సికింద్రాబాద్ నుంచి ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి ప్రస్తుతం కేంద్ర కేబినెట్ లో మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో పార్టీకి కొంత ఊపు వచ్చినా అనుకున్న స్థాయిలో ఎమ్మెల్యేలను గెలుచుకోలేక పోయినా, గతం కంటే ఓట్ల శాతం మెరుగవడంతో పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కువ స్థానాలపై గురిపెట్టింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్లమెంటు స్థానాలకు బీజేపీ నుంచి ఇన్చార్జులుగా నియమితులైన వారి వివరాలు ఇలా ఉన్నాయి. అదిలాబాద్ – పాయక్ శంకర్ , పెద్దపల్లి – రమారావు పాటిల్, కరీంనగర్ – ధనపాల్ సూర్యనారా యణ గుప్తా , నిజామాబాద్ – ఏలేటి మహేశ్వరరెడ్డి, జహీరాబాద్ – కాటిపల్లి వెంకటరమణరెడ్డి, మెదక్ – పాల్వాయి హరీష్ బాబు, మల్కాజ్‌గిరి – పైడి రాకేష్ రెడ్డి, సికింద్రాబాద్ – కే.లక్ష్మణ్, హైదరాబాద్ ? రాజసింగ్, చేవెళ్ళ – ఏవీఎన్ రెడ్డి, మహబూబ్‌నగర్ ? రామచంద్రరావు, నాగర్‌కర్నూల్ – మాగం రంగారెడ్డి, నల్లగొండ – చింతల రామచంద్రారెడ్డి, భువనగిరి – ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, వరంగల్ – మర్రి శశిధరరెడ్డి, మహబూబాబాద్ – గరికపాటి మోహనరావు, ఖమ్మం – పొంగులేటి సుధాకర్ రెడ్డి.నెల రోజుల కిందటే తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ మంచి ఊపు మీదుంది. అంతకు కొద్ది నెలల ముందే కర్ణాటకలో సైతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇక లోక్ సభ ఎన్నికల్లో ఎక్కువ ఎంపీ స్థానాలను గెలిచి కేంద్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడం, కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానిని చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నల్గొండ, భువనగిరి, మల్కాజ్ గిరి ఎంపీ స్థానాలను గెలుచుకుంది. అప్పుడు ఎంపీలుగా గెలిచిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా, ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర మంత్రులుగా ఇప్పుడు బాధ్యతల్లో ఉన్నారు. కాగా తెలంగాణలో 17 స్థానాలకు కోఆర్డినేటర్లుగా రాష్ట్ర మంత్రులు, సీనియర్ నేతలకు ఏఐసీసీ నాయకత్వం బాధ్యతలు అప్పజెప్పింది. అదిలాబాద్ (ఎస్టీ) – డి. అనసూయ (సీతక్క) , పెద్దపల్లి (ఎస్సీ) – డి. శ్రీధర్ బాబు, కరీంనగర్ – –పొన్నం ప్రభాకర్, నిజామాబాద్ – టి.జీవన్ రెడ్డి, జహీరాబాద్ – పి.సుదర్శన్ రెడ్డి, మెదక్ – దామోదర రాజనరసింహ, మల్కాజిగిరి – తుమ్మల నాగేశ్వరరావు, సికింద్రాబాద్ – భట్టి విక్రమార్క మల్లు, హైదరాబాద్ – భట్టి విక్రమార్క మల్లు, చేవెళ్ల – ఎ. రేవంత్ రెడ్డి, మహబూబ్ నగర్ – ఎ. రేవంత్ రెడ్డి, నాగర్ కర్నూల్ (ఎస్సీ) – జూపల్లి కృష్ణారావు, నల్గొండ – ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి – కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వరంగల్ (ఎస్సీ) – కొండా సురేఖ, మహబూబాబాద్ (ఎస్టీ) – పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం – పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను ఏఐసీసీ పార్లమెంటు కో అర్డినేటర్లుగా నియమించింది.లోక్ సభ ఎన్నికలు బీఆర్ఎస్ సైతం సిద్ధమవుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన పొరపాట్ల సరిదిద్దుకుని పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు సాధించాలని ప్రణాళికలు వేస్తుంది. ఇప్పటికే అ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లోక్ సభ నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. దిల్లీలో గులాబీ జెండా ప్రాతినిథ్యం ఉండాలని కేటీఆర్ అంటున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ ను ఇరుకున పెట్టాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

## కలప మిల్లులో అగ్నిప్రమాదం..
# భారీగా ఆస్తినష్టం



కోరుట్ల, యదార్థవాది ప్రతినిధి : జగిత్యాల జిల్లా కోరుట్లలోని సుఫియాన్ షా కలప మిల్లులో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గుడిగురుజు దగ్గర గల మిల్లులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా ప్రాంతానికి చేరుకుని ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు తెలిపారు. కానీ, భారీగా ఆస్తినష్టం సంభవించిందని చెప్పారు. మిల్లులో ఉన్న కలప పూర్తిగా దగ్ధమైందన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణమై ఉంటుందని వారు అనుమానిస్తున్నారు.

## పిసిసి చీఫ్ కోసం జగ్గారెడ్డి
# యత్నాలు

**ఢిల్లీ పర్యటన అందుకే అన్న అనుమానాలు**



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : ఇప్పటికిప్పుడు తెలంగాణ పిసిసి పదవిని మార్చే యోచన అధిష్టానికి లేదు. ఇక్కడ అధికారం లోకి వచ్చిన తరవాత వస్తున్న పార్లమెంట్ ఎన్నికలు కావడంతో పిసిసి చీఫ్ పదవిని కొత్తవారికి అప్పగించే యోచనలో కాంగ్రెస్ లేదు. అయినా కొందరు పైరవీలు మొదలు పెట్టారు. ఏపిలో మాత్రం అధికారంలోకి వచ్చేందుకు వ్యూహాలు పన్నుతోంది. ఈ క్రమంలో అక్కడ షర్మిలను పిసిసి చీఫ్‌ను చేస్తారని అనుకుంటున్నారు. అక్కడ ప్రస్తుతం పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజును మార్చడం ఖాయంగ కనిపిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఢిల్లీ టూర్ ఆసక్తి కలిగిస్తోంది. ఆయన ఎప్పటినుంచో పిసిసి చీఫ్ పదవిపై కన్నేశారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి నెలరోజులు గడిచాయి. పాలనపరంగా అన్ని విభాగాలపై క్రమంగా పట్టు సాధిస్తున్నారు. సీఎం పదవీతోపాటు టీ పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి ఉన్నారు. 2, 3 నెలల్లో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఆ లోపు టీ పీసీసీ చీఫ్‌ను నియమించాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తుందని విశ్వసనీయ సమాచారం. టీపీసీసీ చీఫ్ పోస్ట్ కోసం సీనియర్ నేతలు లాబీయింగ్ చేస్తున్నారు. టీ పీసీసీ చీఫ్ పోస్ట్ రేసులో ముందు వరసలో జగ్గారెడ్డి ఉన్నారు. ప్రస్తుతం ఆయన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవీలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ సీటు సంగారెడ్డి నుంచి ఓడిపోయారు. లేదంటే మంత్రి పదవీ వరించేదని అతని సన్నిహితులు చెబుతుంటారు. పీసీసీ అధ్యక్ష పదవీ కోసం జగ్గారెడ్డి ఢిల్లీ వెళ్లి లాబీయింగ్ చేస్తున్నారు. అధ్యక్ష పదవీ కావాలని అడుగుతున్నారు. పదవీ ఇచ్చేందుకు వెనకాడితే తనకు ఎమ్మెల్సీ పదవీ ఇవ్వాలని జగ్గారెడ్డి అడిగే అవకాశం ఉంది. ఎమ్మెల్సీ అయిన తర్వాత మంత్రి అవడం ఈజీ అనే సంగతి తెలిసిందే. రేవంత్ ప్రభుత్వంలో మరో ఏడు మంత్రి పదవులకు ఛాన్స్ ఉంది. అందులో ఒక పోస్టుపై జగ్గారెడ్డి కన్నేసినట్టు తెలుస్తోంది. మెదక్ లోక్ సభ నుంచి కూతురు జయారెడ్డి లేదంటే సతీమణి నిర్మలకు సీటు ఇవ్వాలని కోరుతున్నారని తెలిసింది. జగ్గారెడ్డి తర్వాత రేసులో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉంటారు. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోవడంతో మంత్రి పదవీ మిస్సయ్యింది. తప్పకుండా బెర్త్ దక్కేదని విశ్లేషకులు చెబుతున్నారు. ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ మంత్రిగా సీఎం రేవంత్ అవకాశం ఇవ్వలేదు. మంత్రివర్గ విస్తరణలో తీసుకుంటారనే గ్యారంటీ లేదు. టీ పీసీసీ చీఫ్ పదవీ వైపు జీవన్ రెడ్డి చూస్తున్నారు. వీరిద్దరితోపాటు గడ్డం వివేకానంద, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్లు కూడా టీ పీసీసీ చీఫ్ పోస్ట్ కోసం వినిపిస్తున్నాయి.

## రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ను తొలగించాలి
**దుమ్ము ధూళితో అవస్థలు పడుతున్న విద్యార్థులు**



చెన్నూర్, యదార్థవాది ప్రతినిధి : పట్టణం లో జనావాసాల మధ్య నిర్వహిస్తున్న రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న దుమ్ము ధూళి కారణం గా ప్లాంట్ అనుకుని ఉన్న శార్వాణి రెసిడెన్సియల్ పాఠశాలకి చెందిన 30 మంది విద్యార్థులకి ఎలర్జీ అవడం తో ఆసుపత్రి పాలయ్యారు. దుమ్ము ధూళి కారణంగా దగ్గు, జలుబు తో అస్వస్థతకు గురై అనారోగ్యం పాలవుతున్నామని విద్యార్థులు వాపోయారు.పగలు రాత్రి అనే తేడా లేకుండా ప్లాంట్ నుంచి వెలువడుతున్న శబ్ద కాలుష్యం తో చదవలేకపోతున్నామని నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని విద్యార్థులు వాపోయారు.ప్లాంట్ ఏర్పాటుతో పాఠశాల లోకి వ్యర్థాలు చేరి రోగాల బారిన పడి ఆరోగ్య.సమస్యలు తలెత్తు తున్నాయని తెలిపారు.ప్లాంట్ ఏర్పాటు విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని పాఠశాల ప్రిన్సిపాల్ మండిపడ్డారు.ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంటును తక్షణమే మూసివేయాని విద్యార్థులు మరియు పాఠశాల యాజమాన్యం అధికారులను వేడుకుంటున్నారు.

## పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగాణమా...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగాణమా... అంటూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపిన ప్రజా యుద్ధనౌక గద్దరన్న.. సికింద్రాబాద్ లోని మహాభోది విద్యాలయంలో గద్దరన్న మహాసమాధి వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి గద్దరన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.

## స్వచ్ఛ కార్మికులకు అండగా ఉంటా
**– ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

పాల్వంచ యదార్థవాది ప్రతినిధి : పట్టణ మున్సిపాలిటీ లో పని చేస్తున్న స్వచ్ఛ కార్మికులు బుధవారం ఏఐటీయూసీ లో చేరారు. ఈ సంధర్బంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఏఐటీయూసీ లో చేరుతున్న కార్మికులకు కండవాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వచ్ఛ కార్మికులు పాల్వంచ పట్టణాన్ని చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దునందుకు తీవ్ర కృషి చేస్తున్నారని కానీ వారి పని భద్రత లేకపోవడం కనీస వేతనాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని కార్మికులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, దుగ్గిరాల సుధాకర్, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వీశంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్ రావు, వల్లపు యాకయ్య, డోలు శీను, ఎస్.కె పాషా, స్వచ్ఛ కార్మికులు బాలాజీ, నాగరాజు, హుస్సేన్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన గూటికి అంబటి..



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి :: అయన ప్రీమియర్ లీగ్‌లో హిట్ కొట్టాడు. పొలిటికల్ పిచ్‌పై తడబడ్డాడు. మొదట వైసీపీలో చేరి, ఆ తర్వాత జనసేనలో చేరిపోయేందుకు సిద్ధమయ్యారు మాజీ క్రికెటర్ అంబటి రాయుడు. తాజాగా జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో మాజీ క్రికెటర్ అంబటి రాయుడు భేటీ అయ్యారు. వైసీపీలో చేరిన వారం రోజులకే రాజీనామా చేసిన అంబటి రాయుడు.. కొంత కాలం రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పుకొచ్చారు. అయితే హఠాత్తుగా ఆయన హైదరాబాద్‌లో ప్రత్యక్షమయ్యారు. ఈ క్రమంలోనే పవన్ కల్యాణ్‌తో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.రాజకీయాల్లోకి సినిమా స్టార్స్ తరహాలోనే క్రికెటర్ల ఎంట్రీ కామనైపోయింది. చాలామంది క్రికెటర్లు రాజకీయాల్లోకి వచ్చి సక్సెస్ అయ్యారు. వారిలాగే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైన అంబటి రాయుడు కూడా అదే రకంగా పొలిటికల్ పిచ్‌పై రాణిస్తారని చాలామంది అనుకున్నారు. ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్పిన కొద్దిరోజుల్లోనే పాలిటిక్స్‌లోకి అడుగుపెట్టేందుకు గ్రౌండ్ వర్క్ చేసుకున్నారు రాయుడు. ఏపీలో అధికార వైసీపీ తరఫున పొలిటికల్ గేమ్ ఆడేందుకు రెడీ అయిపోయారు. ఏపీ ప్రభుత్వం ప్రారంభించిన ఆడుదాం ఆంధ్రాకు రాయుడు ఓ బ్రాండ్ అంబాసిడర్ అంటూ సీఎం జగన్ కూడా ప్రకటించారు.కానీ ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ.. అంబటి పొలిటికల్ ఇన్నింగ్స్‌కు అప్పుడే బ్రేక్ పడిపోయింది. వైసీపీ రాజకీయాల్లో జరుగుతున్న మార్పుల ప్రభావమో లేక తాను ఆశించిన ప్లేస్ దక్కలేదో తెలియదు కానీ.. పార్టీలో చేరిన పది రోజులకే రిటైర్డ్ హర్ట్ అయ్యారు రాయుడు. లోలోపల ఏం జరిగిందో ఏమో కానీ.. అంబటి మాత్రం పొలిటికల్ మ్యాచ్ ప్రారంభం కాకముందే జగన్ టీమ్ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. వైసీపీలో చేరిన 10 రోజుల్లోనే ఆ పార్టీని అంబటి రాయుడు వీడడం వెనుక చాలా కారణాలు ఉన్నాయన్నారు. తనకు దుబాయ్‌లో లీగ్ లు ఉన్నాయని అందుకే రాజకీయాలకు విరామం ప్రకటించానని అన్నారు. కానీ తాజాగా వవన్ తో భేటీ ద్వారా అసలు క్లారిటీ వచ్చినట్లయింది.ఏపీలో తెలుగుదేశం పార్టీ ? జనసేన కూటమితో కలిసి వెళ్తేనే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న ఉద్దేశంతో అంబటి వైసీపీ వీడినట్లు ఆయన అభిమానులు చెబుతున్నారు. అంబటి రాయుడు కాపు సామాజికవర్గానికి చెందిన వ్యక్తి కావడంతో.. జనసేనకు దగ్గరయ్యారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పవన్ కల్యాణ్‌తో అంబటి రాయుడు భేటీ నేపథ్యంలోనే రాయుడు రాజకీయ భవిష్యత్‌పై ఫుల్ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు ఆయన గుంటూరు లోక్‌సభ స్థానం నుంచి జనసేన తరఫున పోటీ అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది.

## పచ్చదనం పెంపు నిరంతర కార్యక్రమం
**33 శాతం పచ్చదనం కోసం కృషి**
**అటవీ అధికారులకు మంత్రి కొండా సురేఖ నిర్దేశం**

హైదరాబాద్,యదార్థవాది ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంచే కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. హరితహారం పై ఇప్పటి దాకా జరిగిన పురోగతి, రానున్న సీజన్ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సచివాలయంలో మంత్రి సమక్షించారు. అటవీ, గ్రామీణ అభివృద్ధి, మునిసిపల్, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి, హార్టీ కల్చర్, ఉన్నతాధి కారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అటవీ రక్షణ, పచ్చదనం పెంపు నిరంతరాయ పక్రియ అని మంత్రి తెలిపారు. లక్షిత 33 శాతం పచ్చదనం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మొక్కలు నాటడం, నర్సరీలు, అటవీ సంబంధిత కార్యక్రమాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతవరకు తగ్గించాలని మంత్రి సూచించారు. ప్రజలకు ఇంటి అవసరాలకు ఉపయోగపరమైన, అలాగే కనీస ఆదాయాన్నిచ్చే మొక్కలు పెంచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తెలంగాణ ప్రాంతానికి చెందినటువంటి పూలు పండ్ల జాతుల మొక్కల పంపిణీ తో పాటు, స్వచ్ఛందంగా పెంచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తమ ఆవరణలో చెట్లు నాటుకున్న వాళ్లకు కనీస ఆదాయం వచ్చేలా ప్రోత్సహించాలని తెలిపారు. అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చింత, సీతాఫల్, ఉసిరి, జామ, నిమ్మ, సపోటా, మునగ, కరివేపాకు లాంటి మొక్కలను పంపిణీ చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి కోరారు. హరితహారం కార్యక్రమం పారదర్శకంగా పూర్తి జవాబుదారీతనంతో ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవన్నారు. గతంలో జరిగిన తప్పులను సవరించుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు నాటుతున్న మొక్కలు వాటి ఎదుగుదల, అలాగే చనిపోయిన మొక్కలను మార్చే విధానం అన్ని కూడా వీలైనంత త్వరగా ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మీక్షా సమావేశంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పిసిసిఎఫ్ ఆర్.ఎం. దొబ్రియాల్, సుభద్ర, కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మద్దెల రాజయ్యకు కరీంనగర్లో ఘన స్వాగతం

కమాన్ పూర్ ( కరీంనగర్) యదార్థవాది ప్రతినిధి : శ్రీధర్ బాబు వీరాభిమాని ముత్తారం మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు మద్దెల రాజయ్యకు కరీంనగర్ లో మంగళవారం ఘన స్వాగతం లభించింది. శ్రీధర్ బాబు ఎన్నికల్లో గెలిస్తే తాను వేములవాడ రాజరాజేశ్వరుని ఆలయానికి పాదయాత్రగా వెళ్లి తన తలనీలాలు సమర్పించుకుంటానని మద్దెల రాజయ్య మొక్కు మొక్కుకున్నారు. దీంట్లో భాగంగా పాదయాత్రలో మూడవరోజు కరీంనగర్ చేరుకోగా ముత్తారం మాజీ జెడ్పిటిసిలు నాగినేని జగన్ మోహన్ రావు మైదం భారతి వరప్రసాద్ అధ్వర్యంలో మద్దెల రాజాకు ఘన స్వాగతం పలికి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డి అహ్మద్ జైపాల్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.



EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.1-3-183/40/46/29, GHANDHI NAGHAR, HYDERABAD-500080 TELANGANA STATE. CELL:8500765666, 9491330519.